www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 23 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 277 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై స్వేదపత్రం

గణాంకాలతో సహా వాస్తవ రాష్ట్ర ముఖచిత్రం..

నేడు విడుదల చేయనున్న బీఆర్ఎస్

తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించబోం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో..



# ప్రతి పేదకూ ప్రభుత్వ సహకారం

**నిస్సహాయులకు సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయం**

**చెప్పినట్టుగానే డిసెంబర్‌లో తెలంగాణలో మిరాకిల్ జరిగింది**

**పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలువాలని కోరుకోండి**

**క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, పేదల అభివృద్ధికి కాంగ్రెస్ పాటుపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ నెలలో రాష్ట్రంలో అద్భుతం జరుగుతుందని తాను చెప్పానని, అది నిజమైందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. 'నిస్సహాయులకు సహాయం అందించడం మా ప్రభుత్వ ధ్యేయం. అర్హత కలిగిన వారికి అవకాశాలు కల్పించడం మా ప్రభుత్వ లక్ష్యం. ఈ వేదికగా మీకు మాట ఇస్తున్నా.. తెలంగాణలో ఏర్పడ్డ ఇందిరమ్మ రాజ్యం పేదల అభివృద్ధికి పాటుపడుతుంది. సంక్షేమ పథకాలను ప్రతీ పేదకు చేరేలా చూస్తాం. మేం పాలకులం కాదు.. సేవకులం. ఏసుక్రీస్తు మాకు ఆదర్శం. బాధ్యతను మరవకుండా పనిచేస్తూ ముందుకెళతాం. ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురండి. సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తాం' అని హామీ ఇచ్చారు. ప్రపంచానికి డిసెంబర్ మిరాకిల్ నెల అని, డిసెంబర్‌లో తెలంగాణలో కూడా మిరాకిల్ జరిగిందని అన్నారు. క్రైస్తవులు, మైనార్టీలు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావాలని కోరుకున్నారని, వారు కోరినట్టుగానే నూతన ప్రభుత్వాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కూడా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మైనార్టీలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. 'మొన్న కర్ణాటక, నిన్న హిమాచల్‌ప్రదేశ్, నేడు తెలంగాణలో సెక్యులర్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఇంతకంటే మరో గురుతర బాధ్యత మీపై ఉన్నది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గెలువాలని కోరుకోండి. మణిపూర్ సంఘటన ప్రస్తుత బీజేపీ వైఖరిని తెలియజేస్తున్నది.

మణిపూర్‌లో బాధితులను పరామర్శించడానికి రాహుల్‌గాంధీ ప్రయత్నిస్తే అడ్డుకున్నారు. అలాంటి ఘటనలు దేశంలో ఎక్కడా జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నది' అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను సీఎం అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ రవి గుప్తా, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, క్రైస్తవ మత పెద్దలు, ఫాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణలో చలి పంజా

## సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రత



**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోయింది. ఈశాన్యం నుంచి బలంగా గాలులు వీస్తుండటంతో వారం పది రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఇండ్ల నుంచి బయటికి వెళ్లాలంటే జనం వణికిపోతున్నారు. ఉదయం 9 గంటల వరకు మంచు వీడటం లేదు. పలు జిల్లాల్లో రాత్రి సమయాల్లో తొమ్మిది గంటల తర్వాత వాహనాలు రోడ్లపై రావడం లేదు. పలు జిల్లాల్లో ఏకంగా 6.6 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై తీవ్రంగా ఉండగా, హైదరాబాద్‌లో 12.5 డిగ్రీలు నమోదైంది. తెలంగాణలోని పలు జిల్లాలలో రాత్రి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే దిగువకు పడిపోయాయి.

మిగతా 2లో..

# పెండింగ్ చలాన్లపై ఆఫర్



**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ ప్రకటించింది. పెండింగ్ చలాన్ల పై మరోసారి భారీ డిస్కౌంట్ ఇచ్చేందుకు తెలంగాణ పోలీసుశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్ చలాన్లను త్వరగా చెల్లించేందుకు వాహనదారులకు రాష్ట్ర పోలీసులు బారీ రాయితీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. గతంలో ఇచ్చిన దానికన్నా ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చేందుకు పోలీసులు ముందుకు వచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లు డిస్కౌంట్‌తో కట్టవచ్చని తెలిపింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం డిస్కౌంట్, టూవీలర్ చలాన్లకు 80 శాతం డిస్కౌంట్, ఫోర్ వీలర్స్, ఆటోలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించారు. లారీలతో పాటు ఇతర హెవీ వెహికిల్స్‌కి 50 శాతం డిస్కౌంట్ ఇచ్చారు. ఆన్‌లైన్‌తో పాటు మీసేవ సెంటర్స్‌లో డిస్కౌంట్‌లో చలాన్స్ పేమెంట్ చేసే అవకాశాన్ని పోలీస్ శాఖ కల్పించింది. 2022లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు తెలంగాణ వ్యాప్తంగా 300 కోట్ల చలాన్స్ వసూలు అయ్యాయి. ఆ తర్వాత జనరేట్ అయిన చలాన్లకు డబ్బులు సరిగా వసూలు కాలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. చలాన్లు భారీగా పెరిగిపోతుండడంతో పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## భయపెడుతున్న కరోనా కొత్త వేరియంట్..

### ఈ జాగ్రత్తలు తీసుకుంటే సేఫ్‌గా బయటపడొచ్చు!



**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

కనుమరుగైపోయిందని అనుకున్న కరోనా వైరస్ మళ్లీ భయపెట్టిస్తున్నది. జేఎన్-1 కొత్త వేరియంట్ రూపంలో మళ్లీ విజృంభిస్తోంది. అమెరికాలో మొదలైన ఈ వేరియంట్ ఇప్పుడు ఇండియాలోనూ వ్యాపిస్తోంది. రాష్ట్రంలోనూ జేఎన్-1 వేరియంట్ కేసులు 15 బయటపడ్డాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా భయాందోళనలు మొదలయ్యాయి.

మిగతా 2లో..

## ధరణి సేవలకు తాత్కాలిక బ్రేక్?




• 2లో

## ఆటో డ్రైవర్ల సమస్యలపై కమిటీ



• 2లో

## బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌కు బెయిల్



• 2లో

## పార్లమెంట్‌ను రక్షించలేనోళ్లు..

# దేశ ప్రజలను రక్షిస్తారా?

**పార్లమెంట్‌పై దాడి ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై దాడే..**

**141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం సిగ్గుచేటు**

**ఇందిరా పార్క్ ధర్నాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

భారత పార్లమెంట్‌నే రక్షించలేని వాళ్లు, దేశ ప్రజలను ఎలా రక్షిస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పార్లమెంట్‌పై దాడి ముమ్మాటికీ ప్రజా స్వామ్యంపై దాడేనని అన్నారు. కేంద్రంలోని





మిగతా 2లో..

## ఆర్మూర్‌లో కిలోన్నర బంగారు నగల చోరీ

**ఆర్మూర్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో శుక్రవారం భారీ చోరీ జరిగింది. పట్టణానికి చెందిన ఈశ్వర్‌చంద్ర రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్. స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకు లాకర్‌లో ఉన్న కిలోన్నర బంగారు ఆభరణాలను శుక్రవారం మధ్యాహ్నం తీసుకొని మహాలక్ష్మి మందిరం వద్ద కారు ఆపి గుడిలోపలికి వెళ్లారు. బయటికి వచ్చేసరికి కారులో బంగారు ఆభరణాల బ్యాగు కనిపించలేదు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన





విషయం తెలియగానే సీపీ ఆదేశాల మేరకు అదనపు సీపీ జయరాం ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆర్మూర్ ఏసీపీ, సీఐతోపాటు జిల్లాలోని టాస్క్‌ఫోర్స్ బృందం గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు వేలిముద్రల నిపుణులు కారును పరిశీలించి ఆధారాలను సేకరించారు.

5లో..

## పార్లమెంట్‌ను రక్షించలేనోళ్లు..

# దేశ ప్రజలను రక్షిస్తారా?

బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపీలను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. దీనిలోభాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్ ధర్నాచౌక్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పార్లమెంట్‌పై అగంతకులు దాడి చేస్తే, సభలో చర్చించాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సభలో చర్చిద్దామని అడిగితే ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమని ఆరోపించారు. దేశ రక్షణను ప్రధాని మోదీ గాలికి వదిలేశారని మండిపడ్డారు.

దేశ చరిత్రలో కనీవిని ఎరగని విధంగా 141 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం దుర్మార్గమని చెప్పారు. ప్రశ్నిస్తే కేసులు, పార్లమెంట్ నుంచి బహిషరణలు.. స్వేచ్ఛ, భావ ప్రకటన లేకుండా నియంతృత్వ పోకడలతో మోదీ పాలన సాగుతుతున్నదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు దేశ సరిహద్దుల్లో చిన్నచిన్న ఘర్షణలు సృష్టించి దేశ ప్రజల్లో భావోద్వేగాన్ని రగిలించి మళ్లీ అధికారంలోకి రావాలనే యావే తప్ప, ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడలనే ఆలోచనే బీజేపీకి లేదని విమర్శించారు. భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో దేశభక్తులు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విప్ ఆది శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్, ఆప్ కన్వీనర్ సుధాకర్,కాంగ్రెస్ నేతలు వీ హనుమంతరావు, మల్లు రవి తదితరులు మాట్లాడారు.

ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఇతర వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ..బీజేపీ ఎంపీలు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, వారికి దేశంపై గౌరవమే లేదని తెలిపారు. పార్లమెంట్‌పై దాడి సమగ్ర వివరాలు బయటికి రావాల్సిన అసవరం ఉన్నదని పేర్కొన్నారు. బాధ్యులకు పాస్‌లు జారీ చేసిన ఎంపీలపై చర్చ జరగకుండా, ప్రశ్నించిన ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఎం నేత నంద్యాల నర్సింహారెడ్డి, న్యూడెమోక్రసీ నాయకుడు కే గోవర్ధన్, ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేపర్లు 6.. పరీక్షలు 7!

**పదోతరగతి పరీక్షల్లో కీలక మార్పులకు చాన్స్**

**వేర్వేరుగా జీవశాస్త్రం, భౌతికశాస్త్రం ఎగ్జామ్స్!**

**ఏడు రోజులు పరీక్షలు నిర్వహించే అవకాశం**

**ప్రభుత్వానికి ఎస్సీఈఆర్టీ ప్రతిపాదనలు**

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

ఈ ఏడాది పదోతరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పులు ఉంటాయని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఆరు పేపర్లకు.. ఏడు రోజుల పాటు పరీక్ష నిర్వహించే అవకాశం ఉన్నదని పేర్కొన్నాయి. ప్రధాన సైన్స్ పరీక్షలో అంతర్భాగమైన భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లను వేర్వేరు రోజుల్లో నిర్వహించే అంశం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే ఆరు పేపర్లకు ఏడు రోజుల పాటు పరీక్షలు నిర్వహిస్తారు. రెండేండ్ల క్రితం పదో తరగతి పరీక్షా పేపర్లను 11 పేపర్ల నుంచి 6 పేపర్లకు కుదించారు. అయితే సైన్స్‌లో జీవశాస్త్రం, భౌతిక రసాయన శాస్త్రాలను వేర్వేరు సబ్జెక్టులున్నాయి.

ఈ రెండింటిని ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు బోధిస్తారు. అన్ని సబ్జెక్ట్‌లకు ఒకే సమాధాన పత్రాన్ని ఇవ్వనుండగా, ఒక్క సైన్స్ పేపర్‌కు మాత్రం రెండు ప్రశ్నపత్రాలు, రెండు జవాబు పత్రాలిస్తున్నారు. జీవశాస్త్రం, భౌతికరసాయనశాస్త్రాల ఉపాధ్యాయులిద్దరు జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. 40 మార్కులకు భౌతిక, మరో 40 మార్కులకు జీవశాస్త్రం పేపర్లకు పరీక్షను ఒకే రోజు



నిర్వహించడంతో విద్యార్థులు సరిగ్గా సన్నద్ధంకాలేకపోతున్నారు. దీంతో సైన్స్ పేపర్లకు రెండు రోజుల పాటు పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తులొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎస్సీఈఆర్టీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది.

## ధరణి సేవలకు తాత్కాలిక

# బ్రేక్?

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో 'ధరణి' పోర్టల్ సేవలను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్లు మినహా ఇతర సేవలన్నింటినీ ఆపేయాలంటూ రెవెన్యూ శాఖ నుంచి అధికారులకు మౌఖిక ఆదేశాలు వెళ్లినట్టు సమాచారం. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఇటీవల ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ధరణి పనితీరు, పోర్టల్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నాయి? వాటిని ఏ విధంగా పరిష్కరించాలి? తదితర వివరాలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

'ధరణి' ద్వారా రిజిస్ట్రేషన్లు సులువుగా జరుగుతున్న విధానాన్ని సీఎం అభినందించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో కొత్త పోర్టల్ తేవాలా? లేక 'ధరణి'లోనే మార్పులు, చేర్పులు చేసి పేరును మార్చాలా? అనే అంశంపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. భూ సంబంధ సమస్యలు, పరిష్కారంపై స్పష్టత వచ్చే వరకు ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు, నాలా కన్వర్షన్లు మినహా ఇతర సేవలన్నింటినీ నిలిపివేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తున్నది.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై కమిటీ

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో ఆటోడ్రైవర్లు ఎదురొంటున్న ఇబ్బందులపై అధ్యయనానికి పార్టీ కార్మిక విభా గం ఆధ్వర్యంలో కమిటీని వేస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కే తారకరామారావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్లు తమ స్థితిగతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో.. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు వారి సమస్యలు, పరిష్కార మార్గాలు తెలుసుకొనేందుకు కమిటీ వేస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ కమిటీలో కార్మిక విభాగం నాయకులు రూప్‌సింగ్, రాంబాబు యాదవ్, మారయ్య ఉంటారని, వీరు ఆటోడ్రైవర్ల ప్రతినిధులతో మాట్లాడుతారని పేర్కొన్నారు. ఆటోడ్రైవర్లే కాకుండా రాష్ట్రంలో ఉన్న ఓలా, ఉబర్, ఇతర టాక్సీడ్రైవర్లతోనూ చర్చించి నివేదికను అందజేస్తారని వివరించారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వానికి అవసరమైన సలహాలు, సూచనలను ఇస్తామని, ఆటోడ్రైవర్ల సమస్యల పరిషారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు.

## సకాలంలో పంట కొనుగోళ్లు

**వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

పంట ఉత్పత్తులను సకాలంలో రైతుల నుంచి సేకరించి రైతులకు అండగా నిలబడాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదేశించారు. శుక్రవారం తన నివాసంలో మార్క్‌ఫెడ్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎరువుల సరఫరా, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, రైతులకు సకాలంలో మద్దతు ధర అందించడం వంటి అంశాలపై మంత్రి చర్చించారు.ఇతర రాష్ట్రాల సమన్వయంతో పంట ఉత్పత్తుల డిమాండ్లను అధ్యయనం చేయాలని, మెరుగైన విధానాలు రూపొందించాలని చెప్పారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన అన్నిరకాల ఎరువులను అందుబాటులో ఉంచి రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్క్‌ఫెడ్ సంస్థ నష్టాలను తగ్గించుకొని, లాభాలు గడించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్‌రావు, ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సింగరేణి బరిలో టీబీజీకేఎస్

**సంస్థ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు**



**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పోటీ చేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి సంస్థ కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేసిన పనులను చూసి కార్మికులు ఆత్మసాక్షిగా ఆలోచించి ఓటేసి టీబీజీకేఎస్ సంఘాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థను కేసీఆర్ కాపాడారని, లాభాలబాట పట్టించారని, టీబీజీకేఎస్ కార్మికుల హకులను సాధించిందని పునరుద్ఘాటించారు. కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సింగరేణి కార్మికులకు విజ్ఞప్తిచేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించిందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ.25 లక్షలు చెల్లించాలన్న ఉదారమైన నిర్ణయాన్ని కేసీఆర్ తీసుకున్నారని తెలిపారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దకుతుందని వివరించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిననాటికి లాభాల్లో కార్మికులకు వాటా కేవలం 18% ఉండగా, 32 శాతానికి పెంచారని గుర్తుచేశారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ దవాఖానల్లో ఉచితం వైద్య సౌకర్యం కల్పించారని, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ.10 లక్షల రుణం వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి విప్లవాత్మక, కార్మిక సంక్షేమ నిర్ణయాలను అమలుచేశారని వివరించారు.

టీబీజీకేఎస్ గెలుపు సింగరేణి కార్మికుల జీవితాలకు మలుపు

కార్మికుల కోసం గతంలో ఎప్పుడూ లేనన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్‌ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కవిత పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్‌ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని పేర్కొన్నారు. సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. గత పదేండ్లలో ఒక సమ్మె కూడా చేయనవసరం లేకుండా అన్ని డిమాండ్లు సాధించుకున్నామని తెలిపారు.

## డ్రగ్స్ వాడినా.. అమ్మినా ఊరుకునేది లేదు

**నగర కమిషనరేట్ వార్షిక నివేదిక- 2023 విడుదల**

**హైదరాబాద్‌లో పెరిగిన నేరాలు**

**శిక్షల శాతమూ రెట్టింపు.. రికవరీలోనూ పెరుగుదల**

**చట్టాన్ని గౌరవించే వారితోనే ఫ్రెండ్లీ పోలీసింగ్**

**సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

డ్రగ్స్ వాడినా.. విక్రయించినా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు . 'చట్టాన్ని గౌరవించే వారితోనే ఫ్రెండ్లీ పోలీసింగ్, అతిక్రమిస్తే కఠినంగా ఉంటాం' అని స్పష్టం చేశారు. నగరంలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగిందని, శిక్షల సంఖ్య కూడా పెరిగాయని వెల్లడించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర కమిషనరేట్ వార్షిక నివేదిక -2023ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం సిటీలో 22,214 కేసులు నమోదయ్యాయని, గతేడాది వీటి సంఖ్య 21,381గా ఉందన్నారు. రికవరీ శాతం గతేడాది 60.07 శాతం ఉంటే.. ఈ సంవత్సరం 74.15 శాతం పెరిగిందన్నారు. 7,137 కేసులను పరిష్కరించగా, అందులో 4,465 కేసుల్లో శిక్షలు పడినట్లు చెప్పారు. హెచ్‌న్యూ ఆధ్వర్యంలో 83 కేసులను ఛేదించామన్నారు. ట్రాఫిక్ విభాగంలో 37,866 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రైమ్ నివేదికను శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, నగర పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పౌరుల భద్రతే లక్ష్యంగా 24/7 పోలీసులు పనిచేస్తున్నామన్నారు. 2023లో జరిగిన ప్రధాన పండుగలు, రాజకీయ పార్టీల సభలు, సమావేశాలన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామన్నారు. చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని, చట్టాన్ని అతిక్రమించే వారితో కఠినంగా ఉంటామని సీపీ వివరించారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్ వాడేవారితో పాటు డ్రగ్స్ విక్రయించే వారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని, పటిష్ట నిఘాను ఏర్పాటు చేశామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 350 కేసులు నమోదు చేసి, రూ. 36.81 కోట్ల నగదును సీజ్ చేశామన్నారు. నేరాలు పెరిగినా, శిక్షల శాతం (20 శాతం) పెరగడం సంతృప్తిగా ఉన్నదని సీపీ అన్నారు. కోర్టు మానిటరింగ్ సిస్టమ్ బాగా పనిచేస్తుందన్నారు. వచ్చే ఏడాది శిక్షల శాతాన్ని మరింత పెంచే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. మహిళలపై లైంగిక దాడులు గతేడాదితో పోలిస్తే 12 శాతం పెరిగాయన్నారు. పిల్లలపై దాడులు, పోక్సో కేసుల సంఖ్య 12 శాతం తగ్గిందనీ, సైబర్ నేరాలు 12 శాతం పెరిగాయన్నారు.

పెరిగిన రికవరీ శాతం

ఈ ఏడాది మొత్తం సిటీలో 22,214 కేసులు నమోదయ్యాయి. గతేడాది వీటి సంఖ్య 21,381 ఉన్నది. కేసుల్లో రికవరీ శాతం గతేడాది 60.07 శాతం ఉండగా.. ఈ ఏడాది 74.15 శాతం పెరిగింది. 7,137 కేసులను పరిష్కరించగా, అందులో 4,465 కేసుల్లో శిక్షలు పడ్డాయి. శిక్షల శాతం 63 శాతం ఉన్నదని సీపీ వెల్లడించారు. 13 కేసుల్లో 13 మందికి జీవిత ఖైదు శిక్షలు పడ్డాయన్నారు. ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసుల్లో రూ. 9,675 కోట్ల ఆస్తి నష్టం జరిగిందన్నారు. హెచ్‌న్యూ ఆధ్వర్యంలో 83 కేసులు ఛేదించినట్లు సీపీ వివరించారు. ట్రాఫిక్ విభాగంలో 37,866 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు స్వల్పంగా పెరిగాయన్నారు. సైబర్‌నేరాలు గతేడాది 2,457 ఉండగా.. రూ. 82 కోట్ల ఆర్థిక నష్టం జరిగిందని, ఈ ఏడాది 2,735 కేసులు నమోదు కాగా.. అందులో రూ. 133.59 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని వివరించారు.

58 మంది పోలీసులపై చర్యలు

ప్రస్తుతం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లోని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచే బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. ఇక నుంచి వారంలో రెండు రోజులు బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయం నుంచి విధులు నిర్వహిస్తానని సీపీ తెలిపారు. ప్రజలకు మరింత దగ్గర కావాలనే ఉద్దేశంతోనే పాత కమిషనరేట్ కార్యాలయం నుంచి సేవలు అందిస్తామన్నారు. అలాగే, ఓల్డ్‌సిటీలోని ఓల్డ్ కమిషనరేట్ కార్యాలయానికి మరమ్మతులు జరుగుతున్నాయని, పనులు పూర్తయితే అక్కడికి కూడా గత కమిషనర్లు వెళ్లినట్లు వెళ్తానన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి నెలా 16 వేల వరకు కొత్త వాహనాలొస్తున్నాయని, వాటికి తగ్గట్టుగా ట్రాఫిక్‌లో ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. 2023లో నగరంలో పనిచేస్తున్న పోలీసులపై వచ్చిన ఫిర్యాదులతో 8 మందిని ఉద్యోగంలో నుంచి తొలగించగా.. 50 మందిని సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి కన్వాయ్ వెళ్తున్నప్పుడు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సీఎం చెప్పారని, అయితే.. సీఎం భద్రత ప్రధానమైందని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొత్త సంవత్సరం వేడుకలపై నిఘా ఉంటుందని, రోడ్లపైకి వచ్చి హంగామా చేయవద్దని సీపీ సూచించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినంగా ఉంటామని హెచ్చరించారు.



## తెలంగాణలో

# చలి పంజా

రానున్న రోజుల్లోనూ రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉన్నదని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ తెలిపింది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువగా రికార్డ్ అవుతుండగా, హైదరాబాద్‌లో 11.9 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు పేర్కొన్నది.

## బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌కు బెయిల్

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

బిగ్‌బాస్ సీజన్-7 విజేత గొడుగు పల్లవి ప్రశాంత్‌తోపాటు సోదరుడు గొడుగు మహవీర్ అలియాస్ పరశురాంకు షరతులతో కూడిన బెయిన్ మంజూరయ్యింది. ఈ మేరకు 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సాయిసుధ శుక్రవారం తీర్పును వెలువరించారు. రూ.15 వేల సొంత పూచీకత్తుపై ఇద్దరి చొప్పున జమానత్‌లను కోర్టుకు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రతి ఆదివారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని షరతు విధించారు. డ్రైవర్లు శాంతి సాయికిరణ్, అంకిరావులపల్లి రాజుకు సైతం బెయిల్ మంజూరు చేశారు. వీరిద్దరూ రూ.5 వేల చొప్పున కోర్టుకు జమ చేయాలని పేర్కొన్నారు. పోలీసులు దాఖలు చేసిన పిటిషన్లను పరిశీలించిన కోర్టు 12 మంది నిందితుల రిమాండ్‌కు ఆదేశించింది.

## తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై

# స్వేదపత్రం

**హైదరాబాద్, డిసెంబర్ 22 (అక్షరం న్యూస్)**

తెలంగాణను విఫల రాష్ట్రంగా చూపెట్టి, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తొమ్మిదిన్నరేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని వివరించేందుకు శనివారం 'స్వేద పత్రం' విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు. 'తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయం.

పగలూ రాత్రి తేడా లేకుండా రెకల కష్టంతో చెమటోడ్చి నిర్మించిన తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించం. విఫల రాష్ట్రంగా చూపించాలని ప్రయత్నిస్తే భరించం. అగ్రగామి రాష్ట్రాన్ని అవమానిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోం. అందుకే గణాంకాలతో సహా వాస్తవ తెలంగాణ ముఖచిత్రాన్ని వివరించేందుకు.. అప్పులు కాదు.. తెలంగాణ రాష్ట్రానికి సృష్టించిన సంపదను ఆవిష్కరించేందుకు తెలంగాణ భవన్ వేదికగా శనివారం ఉదయం 11 గంటలకు స్వేద పత్రం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుంది' అని ట్వీట్ చేశారు.

## భయపెటిస్తున్న కరోనా కొత్త వేరియంట్..

అసలే చలికాలం కావడంతో వైరస్ వ్యాప్తి మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని బెంబేలెత్తిపోతున్నారు. ఈ క్రమంలోనే వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు వైద్యాధికారులు పలు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జ్వరం, జలుబు, గొంతు సమస్యలు పెరుగుతున్న ఈ తరుణంలో కరోనా మళ్లీ వ్యాప్తి చెందుతున్నదని వైద్య, ఆరోగ్య శాఖ హెచ్చరికలు చేయడంతో జనంలో ఆందోళన నెలకొన్నది. అందుకే రద్దీ ప్రాంతాల్లో మాస్క్‌లను ధరించి జాగ్రత్తగా ఉండాలి. చలి జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. 10 ఏండ్లలోపు పిల్లలు, 60 ఏండ్లు దాటిన వారు, గర్భిణులు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని వైద్యులు సూచిస్తున్నారు.

చేతులను ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తుమ్మినా, దగ్గినా నోటికి రుమాలు అడ్డుపెట్టుకోవాలి.బయటకు వెళ్లినప్పుడు కరచాలనం చేయకుండా నమస్కారం చేయడమే మేలు. తప్పనిసరి అయితేనే ప్రయాణాలు చేయాలి. విందులు వినోదాలు తగ్గించుకోవాలి. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శ్వాస సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. కరోనా అనుమానిత లక్షణాలు ఉంటే కరోనా నోడల్‌కేంద్రాన్ని ఆశ్రయించాలి. ప్రతిరోజు గోరువెచ్చటి నీటిని తాగాలి. పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. ఇంటి లోపల వెచ్చటి వాతావరణం ఉండేలా చూసుకోవాలి. పిల్లలు, వృద్ధులు ఉన్ని దుస్తులు ధరించాలి.

# ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -22 అక్షరం న్యూస్**

ఎన్నికల వ్యయ వివరాలను సకాలంలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఎన్నికల వ్యయ వివరాలపై సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయ వివరాలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల అభ్యర్థుల బ్యాంకు స్టేట్మెంట్, బిల్లులపై తప్పనిసరిగా పోటి చేసిన అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ సంతకం చేయాల్సి ఉంటుందని, ఎన్నికల ఖర్చుల వివరాలు నమోదు చేసిన ఏ,బి.సి రిజిస్టర్లలో ప్రతి పేజీపై తప్పనిసరిగా సంతకం ఉండాలని అన్నారు. డిసెంబర్ 29న అభ్యర్థి ఖర్చుల వివరాలు రీకన్సిలేషన్ ఉంటుందని , దీనికి పూర్తి వివరాలతో అభ్యర్థుల ప్రతినిధులు హాజరుకావాలని, రీకన్సిలేషన్ పై అభ్యంతరాలను రాత పూర్వకంగా అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జనవరి 2 లోపు పూర్తిస్థాయిలో అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలకు సంబంధించి ఫారం 16-ఏ ను సమర్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి అధికారి శ్రీమాల, ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులు అశోక్ కుమార్, ఎం.శ్రీనివాస్, రవి బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పట్టుదల కృషితోనే ఎమ్మెల్యేగా గెలిచా

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటా.**
**రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విభేదాలు వీడి కలిసి పని చేయండి.**
**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**





**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 22, అక్షరం న్యూస్.**

శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, దామెర మండలాల, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ గ్రామ, వార్డు, బూత్ స్థాయి నాయకులతో ఆయా మండల పట్టణ పార్టీ అధ్యక్షుల అధ్యక్షతన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాలు వేరు వేరుగా నిర్వహించారు. ఈ సమావేశాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో. కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం.ఎన్నికల ఫలితాలు - పోలింగ్ బూత్ ల వారిగా సమీక్ష. చేశారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పట్టుదలతో పనిచేయడం వల్లే తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని తన గెలుపు కార్యకర్తలకు అంకితం అని అన్నారు .కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా రాష్ట్రంలో గత 10 సంవత్సరాల కెసిఆర్ దుర్మార్గపు పాలనతో ప్రజలు విసిగి బిఆర్ ఎస్ పార్టీకి శరమగీతం పాడారని పరకాల ఎమ్మెల్యేగా పనిచేసిన చల్లా ధర్మారెడ్డి అభివృద్ధి పేరిట చేసిన దోపిడీని భరించలేక పరకాల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పట్టుదలతో పని చేయడం వల్లే ఎవరూ ఊహించని విధంగా తన్ గెలుపు సాధ్యమైందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో అర్హులైన నిరుపేదలకు ఎదురుచూపులో మిగిలాయని అర్హులైన నిరుపేదలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని ప్రభుత్వ పథకాల ఎంపికలో వివక్ష చూపారని అన్నారు. ఎమ్మెల్యే గెలువగానే సరిపోదని సర్పంచ్, ఎంపీటీసీ ల ఎన్నికలలో అన్ని స్థానాలను గెలుపించు కొన్నపుడే ఫలితం దక్కుతుందని కాబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులు విభేదాలు వీడి సమిష్టిగా పనిచేసి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాబోయే పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకునేందుకు పరకాల నియోజకవర్గం ఏడు నియోజకవర్గాలలో పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పోలగునట్లు కృషి చేయాలని అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఇప్పటికే రెండు గ్యారెంటీ హామీల అమలు చేస్తున్నదని మరో వంద రోజులలో ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ప్రజా అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని వారిని ఎంపిక చేసిందుకు ఫిబ్రవరి 28 నుండి గ్రామసభలు నిర్వహించడం జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, పార్టీ నాయకులు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పనిచేసే ప్రజలలో అభిమానం పొంది మంచి నాయకులుగా ఎదగాలని శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు.గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో దానికి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చినదని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చిన అప్పులను వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఖర్చు చేసి ప్రజలపై భారము మోపారని వాస్తవాలను ప్రజలకు తెలియ చెప్పడానికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసిందని ఆయన అన్నారు. గత ఎన్నికలలో పోలైన ఓట్ల పై సమీక్ష చేసుకొని కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని గ్రామ బూతు స్థాయిలో ప్రతి ఆదివారం సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించేలా కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరకాల, దామెర మండలాల, పరకాల పట్టణ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

## -జిఎంలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 21 అక్షరం న్యూస్:**

సింగరేణి రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆర్జీ-3 జీఎం ఎస్. సుధాకర రావు, ఏ పి ఏ జీఎం కే. వెంకటేశ్వర్లు లు కోరారు.ఇట్టి వేడుకల్లో భాగంగా రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఉదయం 10 గంటలకు సింగరేణి జెండా ఆవిష్కరణ, అనంతరం ఓ సి పి -1, ఓసిపి-2, ఏ ఎల్ పి, జీడికే 10 గనుల స్టాల్స్ తో పాటు మెడికల్, పర్యావరణ, రెస్క్యూ, సేవా ఉత్పత్తుల తయారీ, కమ్యూనికేషన్స్, వివిధ రకాల తినుబండారాలతో కూడినటు వంటి స్టాల్స్ ను ప్రారంభించడం జరుగుతుంది. సాయంత్రం 6 గంటల నుండి జరిగే కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన, ముఖ్య అతిథుల ప్రసంగం, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సంస్కృతిక కార్యక్రమాలు, ఇందులో హైదరాబాద్ కు చెందిన ప్రత్యేక నృత్య కళాకారులచే నృత్య ప్రదర్శన, సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయబడతాయని తెలియజేశారు. కావున ఇట్టి వేడుకలకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఆర్జీ-3 జీఎం ఎస్. సుధాకర రావు, ఏ పి ఏ జీ ఎం కె. వెంకటేశ్వర్లు లు తెలియజేశారు.



# నాబార్డ్ నిధుల పనుల స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -22 అక్షరం న్యూస్**

నాబార్డ్ నిధులతో చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనుల స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ గ్రామీణ ప్రాంతాల్లో నాబార్డ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సంభందిత శాఖల అధికారులతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో నాబార్డ్ నిధులు వినియోగిస్తూ మంజూరు చేసిన అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులు, పూర్తి చేసిన, పురోగతిలో ఉన్న పనులు, వాటికి వినియోగించిన ఖర్చు వివరాలను శాఖల వారీగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి నాబార్డ్ నిధులు వినియోగిస్తూ సూక్ష్మ సేద్యం, హార్టికల్చర్ ప్లాంటేషన్, డ్రింకింగ్ వాటర్, మన ఊరు మనబడికి విడుదలైన నిధులు, ఇంకా విడుదల కావలసిన నిధుల వివరాలు తయారు చేసుకుని వచ్చే సమావేశం నాటికి సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో కరీంనగర్ నాబార్డ్ ఏ.జి.ఎం. జైప్రకాష్, విద్యాశాఖ తరపున అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం.



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 22, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం రోజు ఆలయ అర్చకులు బాలాజీ హరికృష్ణ ఆచార్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి అభిషేకాలు నిర్వహించి స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలాజీ హరికృష్ణ ధర్మపత్ని రిషిత స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సాయిని దేశపతి, రాజు, ఎల్లంకి రవీందర్, మోట్టం భద్రయ్య, ఏదుల రమేష్, సిద్ధంశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా దంపతులు..

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 22, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణ బి.ఆర్.ఎస్.నాయకులు కీ.శె.వజ్ర రవికుమార్ - దివ్యల కూతురు అలేఖ్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి - జ్యోతి దంపతులు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్ కు కాకతీయ యూనివర్సిటీ జట్టుకు దేవిక ఎంపిక.



**వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 22/అక్షరం న్యూస్.**

సంగెం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన బోగోజు శ్రవణ్ రాజశ్రీ దంపతుల కుమార్తె దేవిక ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు చెన్నైలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్ కు కాకతీయ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయశ్రీ దిలీప్ కుమార్ ,ఎంపీటీసీ రజిత రాజు, ఉప సర్పంచ్ మనోజ్ కుమార్ మరియు వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ ఆఫీసులో దేవికను అభినందిస్తూ చెస్సులో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించి సన్మానం చేసినారు కోచ్ నారాయణని కూడా అభినందించినారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

## - సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 22 అక్షరం న్యూస్:**

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వచర్ల గ్రామంలో సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సింగరేణి ప్రభావిత గ్రామంలోని యవతులకు స్వయం ఉపాధి కొరకు బ్యూటిషియన్ కోర్స్ గ్రామంలో ఏర్పాటు చేయాలని సర్పంచ్ గంట పద్మ జీఎం సుధాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జీఎం గ్రామంలో సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండాలని అందుకోసం స్వయం ఉపాధి మార్గాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఉచితంగా శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందాలని సూచించారు.స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోడానికి ఇలాంటి శిక్షణలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండడానికి ఆసక్తి కలిగిన అంశాల్లో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొట్టే సందీప్, ఉప సర్పంచ్ వేము కనకయ్య, ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి, సేవా కార్యదర్శి కె. మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, శిక్షకురాలు శిరీష లతో పాటు మహిళలు పాల్గొన్నారు

# పెద్దపల్లి బీజేపీ ఎంపీ టికెట్ తనకే కేటాయించాలని వినతి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావును కోరిన బూడిద తిరుపతి



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 22 అక్షరం న్యూస్**

బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని మంథని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి అధిష్టానాన్ని కోరారు ఈమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో తన అనుచరులతో కలిసి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ లను కలిసి పార్టీ ఎంపీ టికెట్ కొరకు దరఖాస్తు ఇచ్చారు అధిష్టానం ఈసారి మారుమూల ప్రాంతమైన మంథని నియోజక వర్గానికి ఎంపీగా అవకాశం కల్పించాలని కోరారు సింగరేణి కార్మికుని బిడ్డగా కార్మిక క్షేత్రంలో కార్మికులు వ్యవసాయ ఆధారిత క్షేత్రంలో రైతులు ప్రజలు యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు గతంలో వామపక్ష విద్యార్థి సంఘంలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని సమరశీల పోరాటాలు నిర్వహించానని తిరుపతి తెలిపారు బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును తూ.చ. తప్పకుండా పాటించి ప్రజా సమస్యలపై పోరాటాలు చేశానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎడ్ల సాగర్ గుంటుపల్లి గురువేశ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# యుబిఐ బ్యాక్ వారు నీటి ట్యాంకర్ల ఏర్పాటు

## -జాతరకు వచ్చే భక్తాదులకు నీటిని ఏర్పాటు

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్22/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోయుబిఐ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్ల ఏర్పాటు జాతరకు వచ్చే భక్తాదులకు. అనంతరం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని యూబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో భక్తులకు నాలుగు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు మేనేజర్ గంగాధర్ శుక్రవారం ప్రారంభించారు.ప్రతి సంవత్సరం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యుబిఐ మల్దకల్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి అవసరాలకు నాలుగు ట్రాక్టర్ల ద్వారా వారం రోజులపాటు నీటిని అందిస్తారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో తాగునీటి ట్యాంకర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గంగాధర్,అకౌంటెంట్ నాగేందర్,ఆర్డిఓ శివశంకర్, క్యాషియర్ అచ్యుత్, సిబ్బంది వెంకటమ్మ, రామాచారి, నాగరాజ్ తో పాటు నాయకులు మధుసూదన్ రెడ్డి, నరేందర్, దామ రామకృష్ణ, చంద్రశేఖర రావు,దామ రామకృష్ణ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సర్వ శాస్త్రాలకు తల్లి వంటిది గణితం అటువంటి గణిత శాస్త్రానికి పుట్టినిల్లు భారతదేశం

**- ఎక్సలెంట్ బాషా హై స్కూల్ డైరెక్టర్ బండారు నరేంద్ర**

**-ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు**




**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,డిసెంబర్ 22( అక్షరం న్యూస్ ):**
పినపాక మండలంలోని ఎక్స్ లెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా గణితమాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదిన వేడుకలు ఏడూళ్ల బయ్యారం ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంకం సురేష్ మాట్లాడుతూ 2012మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి ప్రారంభ వేడుకల్లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును " జాతీయ గణిత దినోత్సవం గా "ప్రకటించారని,రామానుజన్ తన జీవితం లో ప్రతిదాన్ని అంకెలు, సంఖ్యలతోనే చూశారు.ఏది మాట్లాడిన, ఏం చేసిన అందులో లాజికల్ కోణాలు అందర్నీ ఆశ్చర్యపరిచేవి. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత మేధావుల్లో భారతదేశానికి చెందిన శ్రీనివాస రామానుజన్ ఒకరు పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది అన్నారు. చిన్న వయసులోనే గణితం పై ప్రకృతి సిద్ధమైన ప్రతిభ కనబరిచేవాడు.ఆయన ఆలోచనలు, గణితంలో మెలుకువలు ,వేసిన ఫార్ములాలు అన్ని అద్భుతమే అలా ఎలా ఆలోచించగలిగాడు అని అప్పట్లో గణిత శాస్త్ర మేధావులే ఆశ్చర్యపోయే వారన్నారు. అందుకే గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించింది.2012నుండి డిసెంబర్ 22ను మనం నేషనల్ మాథమాటిక్స్ డే గా జరుపుకుంటూ శ్రీనివాస రామానుజన్ గుర్తు చేసుకుంటాం అని పిల్లలకు రామానుజన్ పట్ల పూర్తి అవగాహన కల్పించారు. పైథాగారస్ సిద్ధాంతం, యురాల్స్ లా, త్రిజ్ఞామాట్రికల్, పాస్కల్ త్రిబుజం గురించి వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల లో క్విజ్, వ్యాస రచన పోటీలు, వకృత్వ%శీ% లాంటి పోటీలు నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ విద్యార్థి దశలో తరగతి గదిలో వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉపాధ్యాయులే ఆశ్చర్యపోయేవారు అని అన్నారు, సంఖ్యా శాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం రామానుజన్ 75 వ జన్మదినం రోజున స్మారక తపాలా బిల్లును విడుదల చేసిందని, సర్వ శాస్త్రాలకు తల్లి వంటిది గణితం, అటువంటి గణిత శాస్త్రానికి పుట్టినిల్లు భారతదేశం అన్నారు. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఎక్సలెంట్ భాషా హై స్కూల్ లో ఘనంగా జరుపుకుంటారన్నాము అన్నారు. గణిత శాస్త్ర%శీ% యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండీ ఖాదర్, ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, ప్రిన్సిపాల్ అంకం సురేష్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసి విశ్వభారతిలో మాథ్స్ ఎగ్జిబిషన్




**జ్యోతి నగర్ డిసెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా ఎన్టిపిసి విశ్వభారతి హై స్కూల్ ఆవరణలో శుక్రవారం జాతీయ మ్యాథమెటిక్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల చేత ప్రదర్శింపబడింది, దాదాపు 100 మంది విద్యార్థులు మ్యాథ్స్ ఈజీ అనే కాన్సెప్ట్ పైన ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాథ్స్ బోధించే టీచర్లందరినీ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# కార్మిక యోధుడు కాకా వెంకటస్వామి 9వ వర్ధంతి వేడుకలు.

**నివాళులర్పించిన పార్టీల లీడర్లు,అభిమానులు.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:**
కార్మిక యోధుడు కాకా వెంకటస్వామి అని,ఆయన కార్మికుల సంక్షేమం కోసం చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు గుమ్మడి కుమార స్వామి,పి.మల్లికార్జున్,బొంతల రాజేశ్ అన్నారు. కాకా ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.కాకా 9వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖనిలోని జీఎం ఆఫీస్ మూల మలుపు వద్ద గల కాకా విగ్రహానికి లీడర్లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో కాకా వెంకటస్వామికి చాలా అనుబంధం ఉందని,ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు.కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమం కోసం సహకార సొసైటీలను ఏర్పాటు చేయించారని, కార్మికులకు పెన్షన్ విధానం తీసుకువచ్చారని,అలాగే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమం కూడా ఆయన ప్రారంభించి పేదలకు దేవుడయ్యాడని పేర్కొన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకోసం చేసిన కృషితో నేడు తిరిగి యూరియా రైతులకు అందుబాటులోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. నష్టాలలో ఉన్న సింగరేణి సంస్థను,అందులో పనిచేసే కార్మికుల జీవితాలు రోడ్డున పడవద్దనే సదుద్దేశ్యంతో సింగరేణికి నిధులు ఇప్పించి సంస్థను ప్రగతి పథంవైపు నడిచేలా చేశారని కొనియాడారు.కాకా కుమారులు, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన జి.వినోద్,జి.వివేక్ వెంకట స్వామి కి అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండి ముస్తాఫా, దుబాసి లలిత మల్లేశ్,లీడర్లు తిప్పారపు శ్రీనివాస్, కామ విజయ్,జీన్స్ శ్రీనివాస్,నాయిని ఓదెలు, యుగంధర్,గడ్డం శేఖర్,ఉల్లంగుల రమేష్,మధు,దీపక్, పీక అరుణ్‌కుమార్,పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.అలాగే గోదావరిఖని కోదండ రామాలయం లోని అయ్యప్ప స్వామి ఆలయంలో దివంగత నేత కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా విశాక ఇండస్ట్రీస్,కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు (భిక్ష)అన్నదానం చేశారు.

# సర్వ శాస్త్రాలకు తల్లి వంటిది గణితం.

**-న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల నందు లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు.**

**-న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల ప్రిన్సిపాల్ రవి**





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్22/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోసర్వ శాస్త్రాలకు తల్లి వంటిది గణితం అటువంటి గణిత శాస్త్రానికి పుట్టినిల్లు భారతదేశం. న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల నందు లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు. న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల ప్రిన్సిపాల్ రవి. అయిజ మండలంలోని న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల ప్రిన్సిపాల్ రవి ఆధ్వర్యంలో ఘనంగా గణితమాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదిన వేడుకలు ఘనంగా న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల నందు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ రవి పాఠశాల లో గణిత బోధించే ఉపాధ్యాయురాలు కు శాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల ప్రిన్సిపల్ రవి మాట్లాడుతూ 2012మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి ప్రారంభ వేడుకల్లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించారని,రామానుజన్ తన జీవితం లో ప్రతిదాన్ని అంకెలు, సంఖ్యలతోనే చూశారు.ఏది మాట్లాడిన, ఏం చేసిన అందులో లాజికల్ కోణాలు అందర్నీ ఆశ్చర్యపరిచేవి. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత మేధావుల్లో భారతదేశానికి చెందిన శ్రీనివాస రామానుజన్ ఒకరు పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది అన్నారు. చిన్న వయసులోనే గణితం పై ప్రకృతి సిద్ధమైన ప్రతిభ కనబరిచేవాడు.ఆయన ఆలోచనలు, గణితంలో మెలుకువలు ,వేసిన ఫార్ములాలు అన్ని అద్భుతమే అలా ఎలా ఆలోచించగలిగాడు అని అప్పట్లో గణిత శాస్త్ర మేధావులే ఆశ్చర్యపోయే వారన్నారు. అందుకే గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించింది.2012నుండి డిసెంబర్ 22ను మనం నేషనల్ మాథమాటిక్స్ డే గా జరుపుకుంటూ శ్రీనివాస రామానుజన్ గుర్తు చేసుకుంటాం అని పిల్లలకు రామానుజన్ పట్ల పూర్తి అవగాహన కల్పించారు. పైథాగారస్ సిద్ధాంతం, యురాల్స్ లా, త్రిజ్ఞామాట్రికల్, పాస్కల్ త్రిబుజం గురించి వివరించారు. శ్రీనివాస రామానుజన్ విద్యార్థి దశలో తరగతి గదిలో వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉపాధ్యాయులే ఆశ్చర్యపోయేవారు అని అన్నారు. సంఖ్యా శాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం రామానుజన్ 75వ జన్మదినం రోజున స్మారక తపాలా బిల్లును విడుదల చేసిందని, సర్వ శాస్త్రాలకు తల్లి వంటిది గణితం, అటువంటి గణిత శాస్త్రానికి పుట్టినిల్లు భారతదేశం అన్నారు. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఎక్సలెంట్ భాషా హై స్కూల్ లో ఘనంగా జరుపుకుంటారన్నాము అన్నారు. గణిత శాస్త్ర%శీ% యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి,గణిత శాస్త్ర ఉపాధ్యాయులు,న్యూ కాకతీయ మెమోరియల్పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్రాక్టర్ యూనియన్ సభ్యులు...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 22 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులను మరియు కార్యవర్గ సభ్యులను శుక్రవారం రోజున ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా నిమ్మచెట్టి రాజు. ఉపాధ్యక్షులుగా లిక్కిడి జితేందర్. సరిపెల్లి కార్తీక్. అచ్చ వినోద్. క్యాషియర్లుగా అనుముల బాలయ్య. బుర్ర ఎల్లయ్య. ప్రధాన కార్యదర్శిగా దుర్మట్ల వెంకటరెడ్డి. గౌరవ అధ్యక్షులుగా గన్నమనేని రామారావు. మరియు నరాల శేఖర్. ముఖ్య సలహాదారులుగా బింగి మహేష్. కోయినేని బాలయ్య. మర్రిపల్లి మల్లేశం. రామతీర్థం అంజయ్య. కార్యదర్శులుగా శ్రీరాముల కళ్యాణ్. సార్ల చారి. చొప్పరి భాస్కర్. కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ ప్రకాష్. డి తిరుపతి. ఎం తిరుపతి. కొండ ప్రశాంత్. అనిల్. రాజు. సాయి. ఆనంద్. లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# గాయత్రి విద్యానికేతన్ లో మాథ్స్ ఫేర్ నమూనాల ప్రదర్శన

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 22 అక్షరం న్యూస్**
ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత నమూనాల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ రిబ్బన్ కత్తిరించి మాథ్స్ ఫేర్ ని ప్రారంభించి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి గణిత ప్రదర్శనలు నిర్వహించడం వలన పిల్లల మధ్య సమన్వయం పరికరాల తయారీలో నైపుణ్యం విషయ పరిజ్ఞానం పెరుగుతాయని అన్నారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల్లో పోటీతత్వం పెంపొందిస్తున్న గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు అనంతరం ఆయన విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలు అయిన కసాగు గసాభా లను కనుగొనడం జరిగింది పైథాగరస్ సిద్ధాంతం నిరూపణ వివిధ రకాల కోణాలు కూడిక తీసివేత సాధనాలు సర్కిల్ డ్రాయింగ్ రోబో వివిధ రకాల గణిత పజిల్స్ ని ఆసక్తిగా పరిశీలించి వారిని ఉత్సాహ పరచడం జరిగింది అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మనందరం గర్వించదగ్గ విషయం అని అన్నారు ఎన్నో పరిశోధనలు సిద్ధాంతాలు నిరూపించి గణిత శాస్త్రములో ఆయన చేసిన సేవలను కీర్తించారని ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ సంఖ్య అయిన 1729 ని ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుంది గణిత ప్రదర్శనలో పలు నమూనాలు రూపొందించి విజయవంతంగా ప్రదర్శించిన




విద్యార్థినీ విద్యార్థులను కృషి చేసిన గణిత టీచర్స్ రజియుద్దీన్ నాసియా రమ్య శ్రీ లను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ నవీన్, స్రవంతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# సింగరేణి యూనియన్ ఎన్నికల నిర్వహణ పై సమీక్షా సమావేశం.

**ఆర్.జి.1ఏరియా జియం చింతల శ్రీనివాస్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:**
డిసెంబర్ 27 న నిర్వహించు సింగరేణి యూనియన్ ఎన్నికల దృష్ట్యా రామగుండం ఏరియా1లోని గనులు, డిపార్ట్ మెంట్ కు ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల గురించి ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ శుక్రవారం జిఎం కార్యాలయంలో ఉన్నత అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం శ్రీ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ ఎలక్షన్స్ కు సంబంధించిన ఎలక్షన్ ఓటింగ్ బూత్ లలో చేపట్టాల్సిన ఏర్పాట్లు,సౌకర్యాలు,భద్రత,తదితర అంశాల పై సంబంధిత అధికారులతో చర్చించారు. అదే విధంగా ఎలక్షన్ లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సమీక్షించారు.ఇందుకు సంబంధిత అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని శాఖల వారిగా కేటాయించిన పనులను నిర్ధేశించిన సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటింగ్ వేయుటకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం ఎం.రామ్ మోహన్ ,ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏజీఎం ఈ%డ%ఎం రాంమూర్తి,ఏజెంట్ చిలక శ్రీనివాస్,పిఒ చంద్ర శేఖర్, ఏజీఎం ఐఈడి ఆంజనేయులు,డీజీఎం ఫైనాన్స్ శ్రీమతి ఎస్.ధనలక్ష్మి బాయి,డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు,డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,డీజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్,బాల సుబ్రమణ్యం, అబిలాష్,పర్చేస్ అధికారి శ్రీనివాస్,సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు

**-చైల్డ్ ప్రొటెక్షన్ పై అవగాహన సదస్సు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్22/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోశుక్రవారం నా అయిజ మున్సిపల్ కేంద్రంలో న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల నందు చైల్డ్ ప్రొటెక్షన్ అవగాహన సదస్సు కార్యక్రమంలో బాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ మరియు చైల్డ్ వెల్ఫేర్ విభాగం ప్రకాష్, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం కళావతి, ఆధ్వర్యంలో విద్యార్థుల కు హాని నుండి రక్షించబడం మరియు వారి హక్కులు గౌరవించబడం,వ్యక్తులు, సంస్థలు మరియు ప్రభుత్వాల బాధ్యత. పిల్లలు ఎదగడానికి మరియు అభివృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణాన్ని అందించడం,లైంగిక వేధింపులు/దోపిడీకి గురైన బాలబాలికలు,అక్రమ రవాణాలో బాలబాలికలు తల్లిదండ్రుల పిల్లల అపహరణతో సహా కస్టడీ వివాదాల వల్ల ప్రభావితమైన పిల్లలు, వదిలివేసిన పిల్లలు వలసలు వెళ్లే పరిస్థితిలో పిల్లలు,న్యాయ విచారణలో పిల్లలు శారీరక, భావోద్వేగ మరియు లైంగిక వేధింపుల నుండి వారిని రక్షించడం మరియు వారి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు వనరులకు ప్రాప్యత కలిగి ఉండేలా చూసుకోవడం వివిధ అంశాలగురుంచి విద్యార్థులకు వివరించడం జరింగిది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సిరికొండ సౌమ్య

**సూర్యాపేట/నేరేడుచర్ల (అక్షరం న్యూస్):-**
నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని సిరికొండ సౌమ్య స్కూల్ గేమ్స్ 2023 అండర్ 14( బాలికల కబడ్డీ) విభాగంలో దేవరకొండలో జరిగిన జోనల్ మీట్ నందు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది, జనగామ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననుంది, రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన సిరికొండ సౌమ్య ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్ రావు, పి.ఈ.టి హుస్సేన్,ఉపాధ్యాయులు రాఘవరెడ్డి,వెంకటేశ్వర్లు, శ్యాం కుమార్, గోపయ్య,యాదయ్య, యస్మిన్, జయ ప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్,తదితరులు అభినందించారు.






# ఆత్మసాక్షిగా ఓట్లేసి టీబీజీకేఎస్‌ను గెలిపించండి

- సింగరేణిని కాపాడింది కేసీఆర్ ... హక్కులను సాధించింది టీబీజీకేఎస్
- టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుంది
- కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలి
- టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.22/ అక్షరం టౌన్ న్యూస్ : ఇంతకాలం పదవులు అనుభవించి యూనియన్ మారేందుకు టిబిజికెఎస్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని టిబిజికేస్ రీజనల్ సెక్రెటరీ కూసన వీరభద్రం, 11 మెన్ మెంబర్ కాపు కృష్ణ పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పోటీ చేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఈ మేరకు కొత్తగూడెం టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఈసందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సంస్థ కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేసిన పనులను చూసి కార్మికులు ఆత్మసాక్షిగా ఆలోచించి ఓటేసి టీబీజీకేఎస్ సంఘాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ ఎదుగుదలకు, సంస్థను లాభాల బాట పట్టించేందుకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను కేసీఆర్ కాపాడారని, టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను సాధించిందని పునరుద్ఘాటించారు. కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని వివరించారు. డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలన్న ఉదారమైన నిర్ణయాన్ని కేసీఆర్ తీసుకున్నారని ప్రస్తావించారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిననాటికి లాభాల్లో కార్మికులకు వాటా కేవలం18 శాతంగా ఉండేదని, దాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 32 శాతానికి పెంచారని చెప్పారు. తద్వారా కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలియజేశారు. అంతేకాకుండా, కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచితం వైద్య సౌకర్యం కల్పించారని, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షల మేర రుణం వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయడం వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని వివరించారు. కార్మికుల కోసం గతంలో ఎప్పుడూ లేనన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు. సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఒక్క సమ్మె కూడా చేయనవసరం లేకుండా అన్ని పనులను, డిమాండ్లను సాధించుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మోరే భాస్కర్, సంకుబాపన ,కనుగుట్ల శ్రీను అనుదీప్ కుమార్ టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం. డి.రజాక్ ఆధ్వర్యంలో ఐ.ఎన్.టియుసిలోకి భారీ చేరికలు





- ఐ.ఎన్.టియుసి ట్రేడ్ యూనియన్ గేలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి మంత్రి :పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.22/ అక్షరం టౌన్ న్యూస్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు మారుతున్న సమీకరణాలు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి కొత్తగూడెం ఏరియా నాయకులు రాజీనామా చేసి కొత్తగూడెం ఏరియా నాయకులు ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు హైదరాబాదులోని వారి నివాస గృహంలో కొత్తగూడెం ఏరియా మరియు కార్పొరేట్ నాయకులను కాంగ్రెస్ పార్టీ మరియు ఐ.ఎన్.టి.యు.సి, ట్రేడ్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కార్తీక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శీనన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ గేలుపునకు కృషి చేయాలని, భవిష్యత్తులో సింగరేణిలోని యువ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని వారిని కలుపుకొని ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ ముఖ్యంగా గవర్నమెంట్ ఏదైతే ఉందో దాని అనుసంధానమైన యూనియన్ లో ఉంటే ఉద్యోగులకి రావలసిన హక్కులను సాధించ వచ్చని స్వచ్ఛందంగా ఏ పదవి ఆశించకుండా ఐ.ఎన్.టి.యు.సి, ట్రేడ్ యూనియన్ లోకి లబ్ధి పొందడానికి రాలేదని కార్మికుల శ్రేయస్సు కోసం జాయిన్ అవ్వడం జరిగిందని, ఇదివరకు ఉన్న ఐ.ఎన్.టి.యు.సి, మొదటి నుంచి ఉన్న నాయకులు నిరాశ పడవద్దని అధైర్యపడవద్దని, ఉద్యోగులు అపోహలకు పోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి నాగేశ్వరావు , చెన్నకేశవరావు, గోపు కుమార్ స్వామి , ఈ.మోహన్ రెడ్డి,చిలక రాజయ్య, ఎస్.కె గౌస్, చెరిపల్లి నాగరాజు, శనిగరపు శంకర్, ఎండి సత్తార్ పాష, శనగరపు కుమార్, కే నట్రాజ్, జల్లి కిరణ్, భీముడు, మురళీకృష్ణ, శ్రీనివాస్, భరత్ , శేఖర్,నాగ ప్రకాష్, యూసుఫ్, రఫీ,గుగ్గిల శ్రీనివాస్, వేజ్జల శ్రీనివాస్, శంకర్ బాబు, సురేష్ ,కలవల శ్రీనివాస్, చిరంజీవి, కొమురయ్య, చిట్టి బాబు, రమాకాంత్, ఈశ్వర్, కృష్ణ, రెహమాన్, ప్రేమ్, ప్రవీణ్ , రమేష్ , రెడ్డి, శివశ్రేయోభిలాషులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.22/ అక్షరం న్యూస్ బీ గణితాన్ని మానవాళికి మరింత ఉపయోగకరంగా ఉండేలా విద్యార్థులు కృషి చేయాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్త గూడెం పట్టణ రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మనిషి జీవితానికి, గణిత శాస్త్రానికి విడదీయరాని సంబంధం ఉంది అని, అలాంటి గణిత దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్థాయి గణిత శాస్త్రవేత్త. రామానుజన్ ను సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్రం పై నిర్వహించిన వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన సేవలను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, గణిత ఉపాధ్యాయురాళ్ళు నసీమా, నస్రత్, కృష్ణ కుమారి, పాల్గొన్నారు.



# భద్రాచలం వద్ద రెండో వారధి నిర్మాణ పనులను తక్షమే ప్రారంభించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.22 /అక్షరం టౌన్ న్యూస్

భద్రాచలం వద్ద రెండో వారధి నిర్మాణ పనులను తక్షమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రహదారుల ఇంజినీరింగ్ విభాగం అధికారులతో వంతెన నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి మాసం వరకు వారధి నిర్మాణ పనులు పూర్తి చేయు విదంగా కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు అవసరమైన కూలీలలను ఏర్పాటు చేయాలని ,ఇటీవల రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంతెన పనులు పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అదేశించారని , వారధి నిర్మాణ పనులకు ప్రత్యామ్నయంగా రెండు వైపుల అప్రోచ్ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయుటకు షెడ్యూల్ తయారు చేయాలని, షెడ్యూల్ ప్రకారం పనులు జరిగే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ ఈ యుగందర్, డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీల సస్పెండ్ అప్రజాస్వామీకం - రుద్ర కుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 22/ అక్షరం న్యూస్ : పార్లమెంటు లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని సిపిఎం పార్టీ గండిపేట మండల కన్వీనర్ జాజాల రుద్ర కుమార్ అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ గండిపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అప్పా చౌరస్తా దగ్గర రాస్తారోకో, నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా గండిపేట్ మండల కన్వీనర్ జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్లో పొగ బాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారు హాల్లోకి రావడానికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీ ని సస్పెండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీలైన (ఇండియా కూటమి) డిమాండ్ చేస్తే డిమాండ్ చేసిన ఎంపీలను సస్పెండ్ చేసిన దుర్మార్గ చర్యగానే భావించాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. వెంటనే పోగబాంబుకు అవకాశం కల్పించిన ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే నియంత పాలన చరమగీతం పాడడానికి ప్రజలను చైతన్యం చేస్తామని వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ గండిపేట మండల నాయకులు డీ.ప్రవీణ్ కుమార్. కే అనిల్, రమేష్, కే రాజు, పురుషోత్తం చారి,యు.సునీల్ కుమార్, ప్రేమాజీ పాల్గొన్నారు.



# సీబీఐటీ కళాశాలలో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 22/ అక్షరం న్యూస్ :

సి బి ఐ టి కళాశాలో రాముసుజం గణిత క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుడు ప్రొఫెసర్ వి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారత గణిత పితామహుడు డాక్టర్ రామానుజం వ్రాసిన వివిధ గణిత సూత్రాలు గురించి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న జరుపుకుంటారు. ఈ రోజును 2012 నుండి పాటిస్తున్నారన్నారు. రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నివాళులర్పించారు. గణితానికి రామానుజన్ చేసిన కృషి యొక్క ముఖ్యమైన వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఈ రోజు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలో అందరూ గణితశాస్త్రంపై భయం పెంచుకోవద్దు : రామకృష్ణారెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 22/ అక్షరం న్యూస్ :**

విద్యార్థి దశలో అందరూ గణితం అంటే అందరూ భయపడుతారని, కానీ ఇష్టంతో గణితంలో లెక్కలు చేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చని బీఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ప్రదర్శించిన ప్రదర్శనలు ఎంతో చక్కగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, బీరప్ప, రవికాంత్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు సూర్యాపేట ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**హుజూర్ నగర్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష..**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 22 / అక్షరం న్యూస్:/ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం సూర్యాపేట ఖమ్మం జిల్లాల్లో పర్యటిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ చేరుకుంటారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3: 45 గంటలకు కూసుమంచి చేరుకుంటారు. మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో క్రిస్మస్ కానుకలు, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు అని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు.

# పొత్కపల్లి జడ్.పి.హెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 22అక్షరం న్యూస్ )

ఓదెల మండలం లోని పోత్కపల్లి జాతీయ గణిత దినోత్సవమును పురస్కరించుకొని శుక్రవారం జెడ్ పి హెచ్ ఎస్ పొత్కపల్లిలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు గణిత రంగవల్లి పోటీ, వ్యాసరచన పోటీ, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రకటించారు.ప్రధానోపాధ్యాయులు బి . సాంబయ్య, మాట్లాడుతూ గణితశాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయన కృషిని తెలుసుకోవాలన్నారు.

వీరి చివరి దశలో మ్యాక్స్-లీటా ఫంక్షన్‌పై చేసిన పరిశోధనలు చరిత్రకెక్కాయి. గణితంలో వీరు చేసిన కృషికి గుర్తింపుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. తెలంగాణా ప్రభుత్వం శ్రీనివాస రామా నుజన్ జయంతిని అధికారికంగా అన్ని విశ్వవిద్యాలయాలు పాఠశాలల్లో నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థులకు వారు చేసిన సేవలు వివరించాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రపంచం గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తగా రామానుజన్ కీర్తి గడించారు. నేటితరం ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యా ర్థులు రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. గణితంపై పరిశోధనలు మరిన్ని జరగాలి. విద్యార్థులలో గణితం పట్ల ఉన్న భయాన్ని తొలగించాలి. నేను గణితాన్ని ప్రేమిస్తు న్నాను, గణితంలో జీవిస్తాను అన్న భావన విశ్వవ్యాప్తం కావాలి. అందరం రామానుజన్ ఆడుగుజాడలల్లో నడుద్దామని గణితదేశం%ా% భారతదేశం అన్న స్వప్నాన్ని అక్షరాలా నిజం చేద్దామని అన్నారు. విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడం, గణిత శాస్త్ర వేత్తల పట్ల గౌరవం పెంపొందించడం, సృజనాత్మకతను వెలికితీయడం కోసం పోటీలను నిర్వహించామని పేర్కొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ఫాసియా మొదటి బహుమతి పొందగా శరణ్య రెండవ బహుమతి పొందారు. రంగవల్లి లో శ్రీవల్లి, శరణ్య మొదటి బహుమతి పొందగా శాలిని మరియు శిరీష రెండవ బహుమతి పొందారు. క్విజ్ లో భవాని గ్రూపు మొదటి బహుమతి పొందగా, శిరీష గ్రూపు రెండవ బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, షబానా బేగం, రామకృష్ణ లతో పాటు ఉపాధ్యాయలలు సులోచనాదేవి, శ్రీనివాస్, రఘుపతి, అమృత కిషోర్, రవి, రవిందర్,శ్రీనివాస్ రమేష్, సంజీవ్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- **ఎంపీల సస్పెన్షన్ రాజ్యాంగ విరుద్ధమైన చర్య....**
- **ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేసి దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి....**
- **సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.22/ అక్షరం టౌన్ న్యూస్‌బీ పార్లమెంటులో 146 మంది ఎంపిలను ఊకుమ్మడిగా సస్పెండ్ చేయడం బిజెపి నిరంకుశ పాలనకు నిదర్శనమని, ప్రశ్నించే గొంతుకలు చట్టసభనుంచి వెలివేసి హిట్లర్ తరహా పాలనను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతోటి పాల్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చల రంగయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకలు కందగట్ల సురేందర్ అన్నారు. 146 మంది ఎంపిలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ వామపక్షాలు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో శు క్రవారం బస్టాండ్ సెంటరులో అమరవీరుల స్థూపం వద్ద ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే విదంగా ఎంపిలను సస్పెండ్ చేసిందని విమర్శించారు. పార్లమెంటుపై దాడి చేసేందుకు పాసులు జారీచేసి ఎంపీని పార్లమెంటులో ఉంచి, ఈ చర్యలను ప్రశ్నించిన ఎంపిలను బయటకు గెంటివేయడమేంటని ప్రశ్నించారు. ఇండియా కూటమి ఐక్యతను జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం పరోక్ష దాడులను పూనుకుంటోందని ఆరోపించారు. మోడీ ఫాసిస్టు పాలనను, అప్రజాస్వామిక, మతోన్మాద పాలనను అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పాలన ఈ దేశానికి అవసరమని, రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్డీయే కూటమికి చరమగీతంపాడాలని, ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేసి, దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం నుంచి మధువన్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, సిపిఎం జిల్లా నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, లక్ష్మి, స్వామి, వీరభద్రం, వీరన్న, ప్రజాపంథా, న్యూ డిమోక్రసీ పార్టీల జిల్లా నాయకులు మాచర్ల సత్యం, మల్లికార్జున్, బానోత్ కిషన్, భూక్యా రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల విందుగా సాగిన తెప్పోత్సవం

**భక్తులతో కిటకిటలాడిన గోదావరి తీరం**





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 22/ అక్షరం న్యూస్ :**

భక్తుల జయ జయ ద్వానాలు...

శ్రీరామ నామం నడుమ పవిత్ర గౌతమీ నదిలో హంసవాహన రూపమైన నౌక పై మంగళ వాయుద్యాలు, వేదపారాయణం మధ్య భద్రాద్రి రాముడు సీతా లక్ష్మణ సమేతంగా సూర్య ప్రభ వాహనం పై వేంచేసి భక్తులనుఅనుగ్రహించారు. పంచభూత ప్రసన్నంగా ఐదు మార్లురామయ్య నదీవిహారం నయనానందకరంగా సాగింది.రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో గల హంసవాహనంపై రామయ్య విహారం చేయడంతో గోదారమ్మమురిసిపోయుంది. భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 13 నుండి మత్స్య, వరాహ, వామన, నృసింహ,పరశురామ,బల రామ, శ్రీరామ, శ్రీకృష్ణ అవతారాలలో భక్తులకుదర్శనం ఇచ్చిన రామయ్యకు శుక్రవారం పవిత్ర గౌతమీ నదిలో తెప్పోత్సవం అంగరంగ వైభవంగానిర్వహించారు. రామయ్య నదీవిహారం తిలకించడానికి వచ్చిన భక్తులతో గోదావరి నదీతీరం భక్త జన సంద్రంగా మారింది. నదీవిహారం జరుగుతుండగా కాల్చిన బాణాసంచా వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయు. దివి నుండి దేవతలు భువిపై నదీవిహారం చేస్తున్న రామయ్యపై పూల వర్షం కురుపిస్తున్నట్లుగా ఉంది. పగల్ పత్తు ఉత్సవాలు చివరిరోజు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక తిరుమంజనం నిర్వహించి, అనంతరం తిరుమంగయ్ఆ ల్వార్ పరమ పదోత్సవం గావించారు. సాయంత్రం 4 గంటలకు ప్రధాన ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయుద్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయ జయ ద్వానాల నడుమ శ్రీ స్వామివారు గోదావరి నదీతీరానికి బయలుదేరారు. అక్కడ ప్రత్యేకంగాఅలంకరించిన హంస వాహనంపై స్వామి వారిని వేంచేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐదు సార్లు నదీ విహారం పూర్తి అయిన తర్వాత రామయ్య ప్రధాన ఆలయానికి చేరుకున్నారు. భద్రాచలం ఎమ్మెల్యేడాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ పాల్గొనగా, ఆర్డీఓ మంగీలాల్,ఏఎస్పీ పరితోష్ పంకజ్, రామాలయం ఈ ఓ రమాదేవి,సీఐ నాగరాజు రెడ్డి పర్యవేక్షించారు.

# రాష్ట్రపతిని కలిసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 22/అక్షరం న్యూస్ :/**

శీతాకాల విడిది లో భాగంగా హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆహ్వానం మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు స్పీకర్ తో కలిసి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు. వారితో కలిసి రాష్టప్రతి ఆతిథ్యాన్ని స్వీకరించారు.

# స్వర్గీయ వెంకటస్వామి 9వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల నివాళులు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 22అక్షరం న్యూస్)

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర పేదల పెన్నిధి "కాకా వెంకటస్వామి" 9వ వర్ధంతి సందర్భంగా కొవ్వతులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనగారిన వర్గాల ప్రతినిధి, అట్టడుగు పేదల పెన్నిధి జాతీయ స్థాయిలో పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతారని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాకాకు కొవ్వతులతో ఘనంగా నివాళులు అర్పించారు...ఈ కార్యక్రమంలో కర్రే లక్ష్మారెడ్డి , సామ రాజేందర్ , పల్లపు కొమరయ్య , మామిడిశెట్టి శంకరయ్య , జంగం కొమరయ్య , గ్యారవెని రమేష్ , ముత్యాల తిరుపతి , కనుకుంట్ల కనకయ్య , తుంగని అశోక్ , ఆసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల గుండెల్లో పీవీ...

- కళ తప్పిన వంగర గ్రామం..
- నెరవేరని గత ప్రభుత్వ హామీలు..
- నేడు పీ వీ 19 వ వర్ధంతి..
- వంగరకు మంత్రి పొన్నం రాక..

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 22 (అక్షరం న్యూస్):
అభివృద్ధి లేమి, అప్పుల ఊబిలో కూనరిల్లుతున్న తరుణంలో అన్నీ తానై ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతిబాట పట్టించారు. అప్పటి ప్రధాని పీవీ, నర్సింహారావు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కుగ్రామమైన వంగర నుంచి ఆయన విద్యార్థి దశ నుంచి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారు. పీవీ ప్రధానిగా ఉన్న సమయంలో వంగర వెలుగు వెలిగింది. ఆ సమయంలోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. కానీ ఆయన మరణానంతరం వంగర గ్రామాన్ని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. నేడు పీవి 19 వ వర్ధంతిని పురస్కరించుకొని అక్షరం ప్రత్యేక కథనం...



భీమదేవరపల్లి మండలం వంగరలో 1821 జూన్ 28 న పీవీ జన్మించారు. రాష్ట్ర, కేంద్ర మంత్రి పదవులతో పాటు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగా ఆ పదవులకు వన్నె తెచ్చారు. పీవీ ప్రధానిగా ఉన్న సమయంలో వంగరలో ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టారు. పోలీస్ స్టేషన్, పీవీ మోడల్ కాలనీ, రక్షిత తాగునీటి బావి, సీసీ రోడ్ల నిర్మాణం, బాలికల గురుకుల పాఠశాల, 24 గంటలు పనిచేసే ఆస్పత్రి, సబ్ స్టేషన్ మంజూరయ్యాయి. ఆ సమయంలో నిత్యం కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటనలతో వంగర సందడిగా ఉండేది. ఓ వైపు దేశం, మరో వైపు కాంగ్రెస్ పార్టీ దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో పీవీ ప్రధాని గా ఎన్నికయ్యారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న దేశాన్ని తలెత్తుకు నిలబడేలా చేయడంతో పాటు భారత ఖ్యాతిని దేశ విదేశాల్లో ఇనుమడింపజేసిన ఘనత పీవీదే. కాగా 2004 డిసెంబర్ 23 న పీ వీ తుది శ్వాస విడిచారు. కాగా పీవీ మరణానంతరం ఆయనను సొంత పార్టీ పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. పీ వీ నరసింహారావు ఇంటిని మ్యూజియంగా మారుస్తామని హామీలిచ్చిన గత ప్రభుత్వ నాయకుల మాటలు ఇప్పటికీ నెరవేరలేదు. పీవీ సొంత గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయకపోవడంతో చివరకు గ్రామస్థులే చందాలు వసూలు చేసుకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.



### ప్రజల గుండెల్లో పీ వీ..

పీవీ ని పాలకులు మరిచినా ఇక్కడి ప్రజానీకం మాత్రం తమ గుండెల్లో పెట్టుకున్నారు. అందుకే కాబోలు వంగరలో పీవీ విగ్రహాన్ని చందాలతో ఏర్పాటు చేసుకుని ఎవరు వచ్చినా రాకున్నా వారే స్వయంగా దివంగత ప్రధాని జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు. అయితే పీవీ నర్సింహారావుకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని వంగర గ్రామస్తులు కోరుతున్నారు.

### నెరవేరని గత ప్రభుత్వ హామీలు..






వంగర గ్రామంలో గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన నేటికీ నోటి మాటలుగానే మిగిలిపోయాయి. పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దు తామని చె ప్పినా ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. గ్రామం లో పీ వీ స్మృతి వనం పనులు ఎక్కడికక్కడే నిలిచిపో యాయి. వంగర గ్రామంలోని చెరువు కట్ట కింద బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం, కస్తూర్బా గాంధీ విద్యాలయం నుండి వంగర గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతోపాటు స్వాగతతోరణం సైతం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపి నేటికీ వాటి ఊసెత్తిన పాపాన పోలేదు. గత ప్రభుత్వంలో పీవీ స్వగ్రామాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారని ప్రజలు భావిస్తున్నారు.

### నేడు వంగర కు మంత్రి పొన్నం రాక..

పీ వీ నరసింహారావు 19వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీ వీ స్వగ్రామమైన వంగర గ్రామానికి తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పీవీ వర్ధంతి వేడుకల్లో పాల్గొని,ఆయన కాంస్య విగ్రహానికి నివాళులర్పించనున్నారు. గత ప్రభుత్వ హామీలను ప్రస్తావిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామానికి ఎలాంటి హామీలు ఇవ్వనున్నారో అని సర్వత్ర ఆసక్తి నెలకొని ఉంది.

# మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుట



మద్నూర్ / డిసెంబర్ 22(అక్షరం న్యూస్
కామారెడ్డి బాన్సువాడ కేంద్రానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మాజీ వార్డు మెంబర్ సామజిక యువ నాయకుడు అక్బర్ తెలిపారు. శుక్రవారం రోజున సాయంత్రం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలో ఆహ్వానించడం జరిగింది. బాన్సువాడ పట్టణాననికి చెందిన 70 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కుటుంబ పాలనను రాష్ట్ర ప్రజలు అన్ని వర్గాల వారు తిరస్కరించి పేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాకారం అందించే కాంగ్రెస్ పార్టీ పాలలనాను భారీ మెజారిటీతో గెల్పించిన విషయాలను తెలిపారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీతో ఎలాంటి అక్రమాలు జరగకుండా రాష్ట్ర ప్రజలకు ప్రజలు కోరుకునే పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. బాన్సువాడ నియోజక ఇంచార్జి గా స్థానికంగా ఉండి ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించి కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే మైనారిటీలకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీలకు అన్ని రకాలుగా సహాకారాలు, సంక్షేమ పథకాలు, రాజకీయ అభివృద్ధికి తొడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాకారంతో నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఓడినా గెల్చిన నియోజక వర్గం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు అక్బర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి మాజీ వార్డు మెంబర్ లాయక్ అలీ, అబ్దుల్ రహీమ్, అంజాద్ ఖాన్, హకిం, నయీమ్, ఫెరోజ్, తదితరులు యువకులు, పెద్ద వారు కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రాబోయే స్థానిక, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీలతో గెల్పించుకొని బాన్సువాడ నియోజక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఏర్పడే విధంగా క్షేత్ర స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ పునర్ బలం కొరకు కాంగ్రెస్ పార్టీ సైనికులను తయారు చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి తెలిపారు. యువా నాయకుడు మాజీ వార్డు మెంబర్ అక్బర్ మాట్లాడుతూ ఇతర పార్టీల నుండి స్వచ్ఛందంగా యువకులు కాంగ్రెస్ పార్టీ పాలనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం యొక్క పాలన రాష్ట్ర ప్రజలకు నమ్మశోక్యంగా ఏర్పడిందని తెలిపారు. ప్రజలు మార్పుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు ప్రజలు మొగ్గుచూపడం జరిగిందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాలలో గెల్చి మున్సిపల్ చైర్మన్ పిఠాన్ని స్వాధీనం చేస్కోవడం జరుగుతుందని తెలిపారు.

## విజేతలకు బహుమతులు బహుమతులు అందించిన ఉపసర్పంచ్



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 22(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్నటువంటి విజ్జన్న కప్ షటిల్ పోటీలు ఫైనల్ విజేతలకు బహుమతులు అందజేత ఈ టోర్నమెంట్లో మూడు మండలాల స్థాయి నిర్వహించగా వివిధ గ్రామాల నుండి చాలామంది క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ టోర్నమెంట్లో డబుల్ స్లో మొదటి బహుమతిగా గర్రెపల్లి గ్రామం అజయ్. సంతు ద్వితీయ బహుమతి గా కొమిర గ్రామం సతీష్ .సుబ్బు అలాగే సింగిల్స్ లో మొదటి బహుమతి సుల్తానాబాద్ అజయ్ మరియు రెండవ బహుమతి కొమిర సురేష్ రెడ్డి కైవసం చేసుకున్నారు ఉపసర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన చేశారు, ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదుగా ప్రారంభించారు గెలుపొందిన బహుమతి ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే విజయరామరావు రావాల్సి ఉండగా అసెంబ్లీ సమావేశాల వల్ల రాకపోవడంతో ఉపసర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన చేశారు
ఈ కార్యక్రమంలో కొమిర గ్రామ ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి. సూత్రాల రవి. గోలి నాగరాజు. లింగాల కిషన్ రెడ్డి. మూల సంపత్ రెడ్డి. నీటి సంఘం మాజీ చైర్మన్ కొత్తిరెడ్డి రాజిరెడ్డి. మరియు హనుమాన్ యూత్ సభ్యులు యువకులు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు

## మత్స్యకార సంఘాలను బలోపేతం చేయాలి



కోహెడ సిద్ధిపేట డిసెంబర్ 22(అక్షరం న్యూస్) మత్స్య కారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ ( ఎస్ ఎఫ్ ఏ సీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మత్స్యకార సంఘ ఏర్పాటులో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడారు. వీటి ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించవచ్చున్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం,నాణ్యమైన విత్తనాలు ఎరువుల వంటి సదుపాయాలు కల్పించబడతాయని ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధి మూగ జయశ్రీ తెలిపారు. సంఘాల్లో ప్రతీ మత్స్య కారుడు భాగస్వామ్యం కావాలని కోరారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు ఐత రమ, నారదాసు ఈశ్వర్,సుమలత,భవాని, తిరుపతి,మండల సమాఖ్య అధ్యక్షుడు బిక్షపతి, ఆయా గ్రామాల మత్స్యకార సంఘ డైరెక్టర్లు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



మద్నూర్ /డిసెంబర్ 22(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ డో%శీ%గ్లీ ఉమ్మడి మండలాల నుండి బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కాంత రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాలు వేసుకొని పార్టీలో చేరడం జరుగుతుంది. శుక్రవారం రోజున ఎమ్మెల్యే కాంత రావు మద్నూర్ కేంద్రానికి చెందిన బి. ఆర్. ఎస్. నాయకుడు ఎంపీటీసి భర్త కుషాల్, డో%శీ%గ్లీ మండల ఎంపీటీసి ఫోరం అధ్యక్షులు బాలాజీ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు స్థానిక, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.



## జిల్లా కేంద్రంలోగజగజ వణుకుతున్న ప్రజలు...

**చలి మంటలు కాగుతున్న తాళ్లు ఎక్కే గౌడ్ అన్నలు..**

పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 22 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా లో చలి తీవ్రత అధికంగా పెరిగింది. పెద్దపల్లిలో 11 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న నేపధ్యంలో గజగజ వణుకుతూ పనులకు వెళ్తున్న ప్రజలు చాలామంది చలికి దుప్పట్లో కప్పుకొని , అగ్గి మంటలు తాగుతూ ఉపశమనం పొందుతున్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దకాల్వల గ్రామంలో సాయంత్రం 5:30 గంటలకు చలి మంటలు కాగుతున్న తాళ్లు ఎక్కే గౌడ్ అన్నలు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరాలనుండి లేని చలి ఈ సంవత్సరం ఎక్కువగా ఉందని, ఉదయం,, సాయంత్రం తాల్లు ఎక్కి కళ్ళు దించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో కోట,నారాయణ గౌడ్, కోట సందీప్ గౌడ్..కోట కొమురయ్య గౌడ్.. భూషణ్ వేని పొచాలు గౌడ్ ,... శ్రీనివాస్ గౌడ్.. కోట నంబయా గౌడ్... మొగిలి గౌడ్.. రవి గౌడ్..మరియు తదితర గౌడులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని ఓదార్చిన మారు జోడు రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 22 : రఘునాథపల్లి మండలంలోని ఖిలాషపురం గ్రామానికి చెందినబి ఆర్ఎస్ నాయకులు మారపాక కొమురయ్య తల్లి మారపాక లక్ష్మి మృతి చెందగా శుక్రవారం ఆమె పార్థివదేహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారు జోడు రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆ కుటుంబాన్ని ఓదార్చారు, పరామర్శించిన వారిలో పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## 2024 గగన్‌యాన్‌కు ఇస్రో సంసిద్ధత

- మానవరహిత విమాన పరీక్షలకు సిద్ధం
- ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్ వెల్లడి

**బెంగళూరు, డిసెంబర్22**అక్షరం న్యూస్

2024లో గగన్ యాన్ మిషన్‌కు అంతా సిద్ధం చేస్తున్నట్లు ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు. క్రూ ఎస్కేప్ సిస్టమ్ మానవ రహిత విమాన పరీక్షలకు ఇస్రో సిద్ధమవుతోంది. మొదటి డెవలప్ మెంట్ ఫ్లైట్ టెస్ట్ వెహికల్ తయారీ చివరి దశలో ఉన్నందున గగన్ యాన్ మిషన్ కోసం మానవ రహిత విమాన పరీక్షలను త్వరలో ప్రారంభిస్తామని భారత అంతరిక్ష సంస్థ ఇప్పటికే ప్రకటించింది. గగన్ యాన్ ప్రాజెక్ట్ లో భాగంగా భూమికి 400 మీటర్ల ఎత్తులో ఉన్న వృత్తాకార కక్ష్యలోకి ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులతో కూడిన సిబ్బందిని ఇస్రో ప్రవేశపెట్టనుంది.


ఈ మిషన్ ఒకటి నుంచి మూడు రోజులు పడుతుం దని.. వ్యోమగాములు సురక్షితంగా భూమికి తిరిగి రావడానికి కావాల్సిన సిస్టమ్ పై దృష్టి సారించామని ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్ తెలిపారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో తన లైఫ్ సపోర్ట్ సిస్టమ్ టెక్‌ని అభివృద్ధి చేస్తుందని ఇస్రో చైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ వెల్లడించారు. ఇతర దేశాలు తమ రీసెర్చ్ లను పంచుకునేందుకు ఇష్టపడవని చైర్మన్ తెలిపారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనేజేషన్ (ఇస్రో) 2023లో చంద్రయాన్3 తో సహా అనేక సక్సెస్ ఫుల్ అంతరిక్ష ప్రయోగాలతో యూనివర్సల్ హిస్టరీ మేకర్ అయిందని సోమ్ నాథ్ అన్నారు. ఇస్రో చేసిన అంతరిక్ష పరిశోధనలకు ప్రపంచం ప్రశంసలు కురిపించిందన్నారు. ఇస్రో మరో అంతరిక్ష ఫ్లైట్ మిషన్.. గగన్ యాన్.. దీనికోసం లైఫ్ సపోర్ట్ సిస్టమ్ టెక్నాలజీని పంచుకోవ డానికి ఇతర దేశాలు పంచుకోవడానికి సిద్ధంగా లేవన్నారు. అయినప్పటికీ స్వదేశీ ఎన్విరాన్ మెంటల్ కంట్రోల్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నందున ఇస్రో ఆశయానికి ఎలాంటి అడ్డంకులు లేవని సోమ్ నాథ్ ప్రకటించారు.

ఈ మిషన్ తో భారత్ మరోసారి చరిత్ర సృష్టిస్తుందన్నారు. మనోహర్ పారికర్ విద్యాన్ మహోత్సవ్ 2023లో ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ..పర్యావరణ నియంత్రణ, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడంలో మాకు అనుభవం లేదు. రాకెట్లు, ఉపగ్రహాలు మాత్రమే రూపొందిస్తున్నాం..అయితే ఈ సపోర్టు ను ఇతర దేశాలనుంచి ఆశించాం. ఏ ప్రభుత్వమూ క్లిష్టమైన పరిజ్ఞానాన్ని అందించేందుకు సిద్ధంగా లేదు. దశాబ్దాల కాలంగా సహకారం, సాంకేతికత పురోగతి ద్వారా నాసా(అమెరికా), రోస్కోస్మోస్ (రష్యా), ఇఎస్ఎ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ) వంటి అంతరిక్ష సంస్థలు ఇసిఎల్ఎస్ఎస్ వ్యవస్థల అభివృద్ధికి సహకారాన్ని అందించాయి. అయినప్పటికీ సంబంధిత పరిశోధలను ఇస్రోతో పంచుకోవడంలో వారు విముఖత చూపారని..దీంతో ఇసిఎల్ఎస్ఎస్ వ్యవస్థను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించాలని ఇస్రో నిర్ణయించింద న్నారు. సాంకేతిక.. అంతరిక్షంలోని అనేక సవాళ్లతో కూడిన వాతావరణంలో వ్యోమగామి మనుగడకు అవసరమైన గాలి నాణ్యత, నీటి సరఫరాను నిర్వహిస్తుంది. యాక్టివేటెడ్ చార్ కోల్ బెడ్లు, ఉత్ప్రేరక ఆక్సిడైజర్లు, మాలిక్యులర్ జల్లెడలతో కూడిన ఖచ్చితమై మెకానిజమ్‌ల ద్వారా ఈ వ్యవస్థ క్యాబిన్ గాలి నాణ్యతను నియంత్రిస్తుంది. సిబ్బందికి శ్వాసక్రియ వాతావరణాన్ని నిర్ధారిస్తుంది.

# తెలంగాణలో 19 కరోనా ఆక్టివ్ కేసులు

**హైదరాబాద్, డిసెంబ్22** అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాకు చెందిన గ్యాదరి యాదమ్మ (62) అనే మహిళకు కోవిడ్ - 19 పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త వేరియంట్ జెడ్ఎన్ 1 వేరియంట్ నిర్ధారణ కోసం యాదమ్మ శాంపిల్స్ పుణెళికు పంపామన్నారు. ఎంజీఎంలో 50 పడకలు సిద్ధం చేశామన్నారు. ఈ వేరియంట్ చాలా ప్రమాదకరమని తెలుస్తోందని చంద్రశేఖర్ అన్నారు. కోవిడ్ కిట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం అంతా అప్రమత్తంగా ఉన్నామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని.. ప్రజలు గ్రూపులుగా వెళ్ళవద్దని.. మాస్కులు తప్పకుండా వాడాలని చంద్రశేఖర్ సూచించారు. ఈగా కరోనా కొత్త వేరియెంట్ జేఎన్.1 దేశవ్యాప్తంగా ఆందోళనలు కలిగిస్తోంది. కేరళలో ఇప్పటికే ఒక కేసు నమోదవ్వడంతో జేఎన్.1 వ్యాప్తిపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వాతావరణంలో మార్పు కారణంగా ఫ్లూ, జ్వరం, జలుబు, వాసన లేకపోవడం వంటి లక్షణాలతో జనాలు పెద్ద సంఖ్యలో హాస్పిటల్స్‌కు క్యూ కడుతున్నారు. దీంతో కరోనా కొత్త వేరియెంట్ జేఎన్.1 వేరియంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు అప్రమత్తం చేస్తున్నారు.



# ఎంపీల మూకుమ్మడి సస్పెన్షన్లపై ధర్నా

- సేవ్ డెమోక్రసీ..
- జంతర్‌మంతర్ వద్ద 'ఇండియా' కూటమి నిరసన
- ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న నేతలు
- భద్రతా వైఫల్యంపై ప్రభుతంపై విమర్శలు
- భాజపా ఎంపీలు పారిపోయారు: రాహుల్ గాంధీ
- రాజ్యాంగ విధులను నిర్వర్తించడంలో వారు విఫలం
- ఎంపీల సస్పెన్షన్ పై ఖర్గే తీవ్రవిమర్శలు



**న్యూఢిల్లీ, డిసెంబర్22 :** అక్షరం న్యూస్

పార్లమెంటులోకి దుండగులు చొరబ డిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ.. 'ఇండియా' కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా శుక్రవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా విపక్ష నేతలు నిరసనలో పాల్గొన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట ఈ కార్యక్రమం చేపట్టారు. భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దాంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ సభాపతులు విపక్ష ఎంపీలపై వేటువేశారు. మొత్తం 146 మంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే జంతర్‌మంతర్ వద్ద విపక్ష పార్టీలకు చెందిన నేతలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు నేతలు ఈ ఆందోళనలో భాగమయ్యారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడా కూడా 146 మంది ఎంపీలు సస్పెండ్ అయిన పరిస్థితులు లేవు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు తెలుసుకోవాలి. దీనికి ఒక్కటే పరిష్కారం. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలి' అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమాట్లాడారు. ఈ సందర్భంగా లోక్‌సభలో చోటుచేసుకున్న భద్రతావైఫల్యంపై ప్రభుత్వాన్ని విమర్శించారు. అలాగే ఆ ఘటన జరిగిన వెంటనే భాజపా ఎంపీలు సభ నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. కొందరు యువత పార్లమెంట్‌లో ప్రవేశించి, పొగ వెదజల్లారు. ఆ వెంటనే సభ నుంచి పలువురు భాజపా ఎంపీలు బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో భద్రతా వైఫల్యం ప్రధాన అంశం. అదే సమయంలో ఆ యువకులు అలా ఎందుకు నిరసన చేశారనేది మనం గమనించాల్సిన మరో అంశం. దేశంలోని నిరుద్యోగమే అందుకు కారణం. ఈ నిరుద్యోగం గురించి మీడియా మాట్లాడదు. కానీ రాహుల్ గాంధీ వీడియో రికార్డు చేస్తున్నారని మాత్రం చర్చిస్తుంది' అని రాహుల్ అసహనం వ్యక్తం చేశారు. ఈ భద్రతా వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన విపక్ష ఎంపీలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంపీ సస్పెన్షన్? విషయమై లోక్?సభ స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్?పై పరోక్ష విమర్శలు గుప్పించారు ఖర్గే. ఎంపీలను రక్షించే బాధ్యతల్లో ఉన్నవారే రాజ్యాంగ విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారని ఆరోపించారు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. పార్లమెంట్? ఉభయ సభల నుంచి విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసిన నేపథ్యంలో స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్?పై ఆయన పరోక్ష విమర్శలు చేశారు. దిల్లీలో గురువారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు. త్వరలో జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. ఫలితాలు ప్రతికూలంగా వచ్చినా, ఓటు షేర్? పెరగడం లాంటివి కొన్ని సానుకూలంగా జరిగాయని తెలిపారు. "ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఎలా ధ్వంసం చేస్తుందో దేశం మొత్తం చూస్తోంది. కీలకమైన బిల్లులను ఎలాంటి చర్చలు లేకుండానే ఆమోదించుకుంటోంది. పార్లమెంట్?ను అధికార పార్టీ వేదికగా మార్చుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. రాజ్యాంగ పదవులు పొందిన వారు కుల, ప్రాంత రాజకీయాలు చేస్తున్నారు. ఇటీవల వచ్చిన అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేశాయి. వాటిని విశ్లేషించుకుంటాం. మళ్లీ అవి జరగకుండా చూసుకుంటాం. లోక్?సభ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు. కార్యకర్తలు, నేతలందరూ కార్యాచరణ ప్రారంభించాలి. రాహుల్? గాంధీ మరో విడత భారత్? జోడో యాత్ర తూర్పు నుంచి పశ్చిమానికి చేయాలని అనేక మంది నేతలు కోరారు. దీనిపై అంతిమ నిర్ణయం ఆయన చేతుల్లోనే ఉందని అన్నారు. సీట్ల సర్దుబాటుపై వెంటనే చర్చలు ప్రారంభించాలని విపక్ష కూటమి ఇండియా నాలుగో సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నామని మల్లిఖార్జున ఖర్గే చెప్పారు. ఇందుకోసం కాంగ్రెస్? ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ఈ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని పార్టీలను కలిసి సీట్ల సర్దుబాటుపై చర్చిస్తుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల వ్యూహాలు, సీట్ల సర్దుబాటుపై చర్చలోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఇండియా కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటు తదితర విషయాలపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ దిల్లీలో సమావేశమైంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్య నాయకురాలు ప్రియాంక గాంధీ, సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఇటీవల వెలువడిన మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు నిరాశ ఎదురుకావడం వల్ల అక్కడ తాము కీలక అస్త్రాలుగా భావించి ప్రచారానికి వెళ్లిన అంశాలపై మరోసారి విశ్లేషించుకున్నారు. కుల గణన, అదానీ వ్యవహారం వంటి అంశాలతో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఎన్నికల బరిలోకి దిగినప్పటికీ అవి అంతగా పనిచేయలేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. దీంతో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీని ఢీకొట్టేందుకు కొత్త అజెండాతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

## అయోధ్యలో శరవేగంగా ఏర్పాట్లు

### ఆహ్వాన పత్రాలు ఉన్నవారికి మాత్రమే ప్రవేశం

**లక్నో, డిసెంబర్22అక్షరం న్యూస్**

కొత్తగా నిర్మిస్తోన్న రామ మందిర ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 22న జరగబోయే ఈ ప్రతిష్టాపక క్రతువుకు రామ మందిర ట్రస్ట్, ప్రభుత్వ విధుల్లో చెల్లుబాటు అయ్యే ఆహ్వానాలు ఉన్నవారు మాత్రమే అయోధ్యలో ప్రవేశానికి అనుమతించనున్నారు. డిసెంబర్ 21న అయోధ్యలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. ఇతర వ్యక్తుల ముందస్తు బుకింగ్‌లను రద్దు చేయాలని, ట్రస్ట్ ఆహ్వానించిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక హోటల్ యజమానులను, అయోధ్య అధికారులను ఆదేశించారు. అయోధ్యలో యాత్రికుల వసతి కోసం ట్రస్ట్ ఏర్పాట్లతో పాటు, ధర్మశాల, హోటళ్ళు మొదలైన ప్రదేశాల్లో యాత్రికులు బస చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. జనవరి 22న జరగబోయే ఈ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికలు ఉన్నవారు, ప్రభుత్వ విధుల్లో ఉన్నవారు మాత్రమే అయోధ్య లోపలికి అనుమతి ఉంటుందని తెలిపారు. జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠా వేడుక రోజున కొంతమంది స్థానిక హోటళ్లు, ధర్మశాలలను బుక్ చేసుకున్నట్లు తెలిసిందని, నిర్వహణలో ఎలాంటి సమస్య రాకుండా వారి బుకింగ్ ను రద్దు చేయాలన్నారు. ఎందుకంటే ఆ రోజున భారతదేశం నలుమూలల నుంచి అయోధ్యకు పలువురు అతిథులు రానున్నారని చెప్పారు. దాంతో పాటు అయోధ్య విమానాశ్రయానికి 100 విమానాలు వచ్చే అవకాశం ఉందన్న ఆయన.. వాటి మళ్లింపు కోసం కూడా ఏర్పాట్లు చేయండని ఆయన అధికారులను ఆదేశించారు.

# జిడికే వన్ ఇంక్లైన్,జిడికే 11వ ఇంక్లైన్‌ల నుండి ఏఐటియుసిలో భారీగా చేరిన టిబిజికేఎస్ కార్యకర్తలు





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** ఏఐటీయూసీ శుక్రవారం జీడికే వన్ ఇంక్లైన్,11 వ ఇంక్లైన్ గేట్ మీటింగ్ ల అనంతరం జీడికే 1 వ ఇంక్లైన్,జిడికే 11 వ ఇంక్లైన్ ల నుండి టిబిజికేఎస్ కు చెందిన కార్యకర్తలు దాదాపు 300 ఏఐటియుసి చేరారు.వారికి నాయకులు ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.చేరిన వారిలో గుండబోయిన భూమయ్య,గుండబోయిన మల్లయ్య, నాయిని శంకర్,అంబటి శ్రీను,ఆకుల సురేష్,ముడుసు రమేష్,సి.హెచ్.శ్రీనివాస్ తో పాటు తదితరులున్నారు.

**గనుల పై స్వీట్లు పంపిణీ చేసిన ఏఐటియుసి శ్రేణులు..**

కోర్టు తీర్పు ఏఐటియుసి కి అనుకూలం గా వచ్చిన సందర్భంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్లు ఓసిపి 5 లలో ఏఐటీయూసీ ఆద్వర్యంలో కార్మికుల కు స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గనులు డిపార్ట్మెంట్లు ఓసిపి 5 కి చెందిన పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న హుండీ లెక్కింపు...



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 22 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం చేపట్టారు. హుండీ ఆదాయం రూ.4,19,710 నగదు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి. కిషన్ రావు తెలిపారు. ఈ మొత్తం సెప్టెంబర్ 26 వ తేదీ నుండి నేటి వరకు భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయంగా తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ జి. సంజీవరెడ్డి పర్యవేక్షించారు. ఈ లెక్కింపులో ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు వీరభద్రయ్య, రమేష్, సిబ్బంది సంజీవరావు, రామకృష్ణారావు, రవీందర్, శ్రీధర్, సందీప్, రాజు, బిక్షపతి, శ్రీ సరస్వతి సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నెట్బాల్ జూనియర్ జిల్లా జట్టు ఎంపిక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 22 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా నెట్బాల్ అసోషియోషన్ ఆధ్వర్యంలో జూనియర్స్ జట్టు ఎంపిక చేయడం జరిగింది. జిల్లా నుంచి వివిధ ప్రాంతాల నుండి 70 మంది వరకు పాల్గోన్నారు. ఇందులో బాలురు. 12, బాలికలు 12 మందిని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కార్యదర్శి బుద్దుల తిరుపతి మాదవ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాణి స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఏ. ఖాయిం. మరియు.పీ.ఈ.టీలు షెఫి, కిషోర్, సతీష్, శేఖర్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం కథనానికి స్పందన..






**- నిబంధనలను పాటించని "చౌక ధరల దుకాణం"..!**
**కథనానికి స్పందించిన సివిల్ సప్లై అధికారులు**
**- దుకాణాన్ని తనిఖీ చేసి, కేసు నమోదు చేసిన సివిల్ సప్లై డిటి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 22(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న చౌక ధరల దుకాణం పై బుధవారం నాడు అక్షరం దినపత్రికలో వచ్చిన నిబంధనలను పాటించని "చౌక ధరల దుకాణం"..! వార్త కథనానికి సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ స్పందించారు. శుక్రవారం గ్రామానికి వెళ్లి చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాన్ని నడిపిస్తున్నారని నిర్ధారించి సంబంధిత డీలర్ పై కేసు నమోదు చేశారు. చౌక ధరల దుకాణాన్ని భీమదేవరపల్లి గ్రామ రేషన్ డీలర్ కు అప్పగించి పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ దుకాణాలు నడిపితే చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ, భీమదేవరపల్లి గ్రామ రేషన్ డీలర్ మార్పాటి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్కేపిలో ఘనంగా కాకా వెంకటస్వామి 9వ వర్ధంతి వేడుకలు



**- రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు22, (అక్షరం న్యూస్):** బడుగు,బలహీన వర్గాల ఆశజ్యోతి,పేదల పెన్నిధి,మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా )9వ వర్ధంతి వేడుకలు రామకృష్ణపూర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్కేపి పట్టణంలో గల సూపర్ బజార్ చౌరస్తాలోని ఆ పార్టీ కార్యాలయం ముందు ఆరోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వాలన చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పటల్ లో వైద్య చికిత్సలు పొందుతున్నా గర్భిణీ స్త్రీలు,పేషెంట్స్ లకు ఆనాడు పండ్లు పంపిణీ కూడా చేశారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె



రాజు,టిపిసిసి కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి,మండల బ్లాక్ అధ్యక్షులు గౌపతి రాజయ్య,సంగ బుచ్చయ్య,యాకూబ్ ఆలీ,మహంకాళి శ్రీనివాస్,ఒడ్నాల శ్రీనివాస్,పలిగిరి కనకరాజు,కొట్టే రాజయ్య,అక్కల లచ్చయ్య,తిప్పని రామన్న,పూల్లూరి కళ్యాణ్,గోపతి బానేష్,ఉప్పల సురేష్,పందేన కృష్ణా,సంగ రవి,మారపల్లి రాజయ్య,నక్క శ్రీనివాస్,రేషవేణి మల్లేష్,గూడ సత్తయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ,రాంసాయి,నల్లురి రాజు,చంద్రయ్య,మహిళ నాయకురాలు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవం..



**వరంగల్, నెక్కొండ, డిసెంబర్ 22, అక్షరం న్యూస్:** నెక్కొండ మండలంలోని అప్పల్రావుపేట గ్రామంలో ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతరం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ అధ్యక్షతన గణిత ఉపాధ్యాయులు టి.రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత గంట శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత క్విజ్ ,ముగ్గుల పోటీలు,వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమములో సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, గీత, యాకయ్య,భూలక్ష్మి, శ్యామ్ సుందర్,గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. అన్ని శాస్త్రాలలో కెల్లా గణిత శాస్త్రం కఠినమైనదని భావన విద్యార్థుల్లో నెలకొంటుందని, ప్రణాళిక ప్రకారంగా అభ్యసనం సాగిస్తే గణితం చాలా సులువు అయిందన్నారు. అన్ని శాస్త్రాలకు గణిత శాస్త్రం తలమానికంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ సబ్జెక్టులో ప్రతిభ చాటిన విద్యార్థులు అయా రంగాల్లోనూ సులభంగా రాణించిన అనుభవాలు ఉన్నాయన్నారు. ప్రపంచానికి గొప్ప గణిత శాస్త్రవేత్తలను అందించిన ఘన చరిత్ర మన దేశానికి ఉందన్నారు.

### పోటీల్లో విజేతలు వీరే..

- వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచినవారు సంజన, హర్షిని, వ్యక్తృత్వ పోటీల్లో రిషిక, శ్రీశాంత్, క్విజ్ పోటీలో రిషిక, ఇందు, ప్రేమ్ సమ్మర్త్, నందీశ్వర్ లు ప్రతిభ చాటి బహుమతులు గెలుపొందారు.

**- అక్బరుద్దీన్ ఓవైసీ బహిరంగ క్షమాపణ చెప్పాలి..**
**- గిరిజన సంఘాల, మేధావుల డాక్టర్ ప్రొఫెసర్ వీరన్న నాయక్,**



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 22 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గత పది ఏళ్లలో పాతబస్తీలో జరుగుతున్న అభివృద్ధి పై మాట్లాడుతున్న సందర్భంలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అవమానించే విధంగా మాట్లాడడాన్ని మేధావుల ఫోరం తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాల సహకారంతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విషయం అక్బరుద్దీన్ మర్చిపోవద్దన్నారు. ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యే తన తోటి ఎమ్మెల్యేను అగౌర పరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అక్బరుద్దీన్ ఓవైసీ , కవ్వంపల్లి సత్యనారాయణ ఇద్దరూ సమానమే అన్నారు.బేషరతుగా అక్బరుద్దీన్ ఓవైసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పనట్లయితే విద్యార్థి, మేధావి, యువజన సంఘాలు ఏకమై నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎదలాపురం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు డబ్బా శంకర్, శ్రీకాంత్, జయకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలందరికీ అందిస్తాం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 22:** ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలందరికీ అందిస్తామని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని మండల గూడెం, మేకల గట్టు పరిధిలో ని గ్రామపంచాయతీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలు అమలు కావాలంటే రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందినట్లయితే స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిరా చేతుల మీదుగా పథకాలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే గతంలో మేకలు గట్టు 206 సర్వే నెంబర్లు గల భూమి గురించి పెద్ద ఎత్తున పోరాటం చేసిన విషయం గుర్తు చేస్తూ మన ప్రభుత్వంలో సంబంధిత మంత్రిత్వ శాఖలతో మాట్లాడి ఆ భూమిని పేదలకు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ఆ భూమిని పంచే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్ ,మేకల నరేందర్ ,ఎంపీటీసీ బానోతు బిక్షపతి నాయక్ ,బిక్కు నాయక్ ,అరవింద్ రెడ్డి ,బోనాసి క్రాంతి కుమార్ ,దేగల రాజశేఖర్ ,ఉడుత గోపాల్ ,హరి సింగ్ ,సీతారాం నాయక్ ,బక్క కొమురయ్య, చిలుకూరి వేణు ,కాశెట్టి సత్యనారాయణ ,పిట్టల కనకయ్య ,పరిష గట్టయ్య ,రఘుపతి ,గోపగోని నారాయణ ,వెంకట్ నాయక్ ,ఇల్లందుల ప్రకాష్ ,ఉడుత అంజయ్య ,మన్నే కమలాకర్ ,ముక్క వెంకటయ్య, దేవీ గోపాల్ రెడ్డి ,మన్నే చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు



## సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండకూడదు

- ఎన్నికలు ఆపేందుకు శత విధాల ప్రయత్నించిన యూనియన్లకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు
- మేనిఫెస్టోలో ఉన్న 48 అంశాలను అమలు చేస్తా సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసి విజయం తథ్యం
- ఏఐటీయుసీ అధ్యక్షులు సీతారామయ్య,యూసఫ్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయించి అడ్డుకునేందుకు గత తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు సంఘం గా ఉన్న టీబీజీకేఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఎనర్జీ మినిస్టర్ ద్వారా ఎన్నికలు వాయిదా వేసేందుకు ప్రయత్నించిన ఐఎన్టియుసి కి కోర్టులో చుక్కఎదురయ్యింది. ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ను హైకోర్టు న్యాయస్థానం ఎందుకు ఎన్నికలు నిర్వహించరాదు ప్రభుత్వంలో ఉండి మీరు సమర్థిస్తున్నారా అంటూ అడ్వకేట్ జనరల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని హైకోర్టు తీర్పు ఎన్నికలు వాయిదా వేయాలని ఆలోచనతో ఉన్న యూనియన్లకు చెంపపెట్టుగా మారిందని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య యూసఫ్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల క్షేత్రంలో 1920 నుంచి ఇప్పటివరకు ఎంతోమంది అమరవీరుల బలిదానాలతో కార్మికుల పక్షాన నిలిచిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సిపిఐ ఏఐటియుసి కార్మిక పోరాటాలలో ఉద్యమాలలో పాలుపంచుకుంటూ కార్మికుల హక్కులను సాధించి పెడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుర్తింపు సంఘం గా కొనసాగిన టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను సాధించడంలో విఫలమైందని ఏదన్నా ప్రభుత్వం పై ఆధారపడి ఉండేదని అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు కార్మికులు బుద్ధి చెప్పారని దీంతో టీబీజీకేఎస్ ఉనికి లేకుండా పోయిందని సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండకూడదని ఉంటే ఆ యూనియన్లు కనుమరుగవుతాయని వారన్నారు. ప్రస్తుతం ఐఎన్టీయూసీ పరిస్థితి కూడా అదే పరిస్థితిని రాజకీయ పార్టీలపై ఆధారపడ్డ ఏ యూనియన్లు మనుగడ సాధించింది లేదని పదేళ్లుగా నిద్రపోయినా ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఇప్పుడిప్పుడే నిద్ర మత్తు నుండి లేచి మళ్లీ ఎన్నికలు అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి విఫలమైందన్నారు.సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ఈనెల 27న జరగనున్నాయని ఎన్నికల్లో ఏఐటియుసి నీ కార్మికులు అధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికుల కోసం 48 అంశాలతో మేనిఫెస్టోను రూపొందించామని తప్పకుండా అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు సింగరేణి కార్మికుల హక్కుల డిమాండ్లు సాధించి పెట్టాలంటే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తో మాత్రమే జరుగుతుందని పోరాటాలు నిర్మించే యూనియన్ ద్వారానే కార్మికుల హక్కులు సాధిస్తామని కార్మికులందరూ కలిసి రావాలని ఏఐటి యుసి చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కార్మిక క్షేత్రం లో కార్మిక వర్గాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటీ నాయకులు మడ్డి ఎల్లయ్య గౌడ్,కవ్వంపెల్లి స్వామి,ఆరెల్లి పోచం కన్నం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ - 2 (అక్షరం న్యూస్):** ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అప్రజాస్వామికంగా పార్లమెంటు నుండి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో పార్లమెంటు సమావేశాల సందర్భంగా పార్లమెంటులో జరిగిన పొగ బాంబు ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్లమెంటులో ఈ విషయంపై చర్చకు పట్టుబడిన 141 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలను పార్లమెంట్ లో తన మంద బలం చూసుకొని నిరంకుశంగా , నియంతృత్వ ధోరణితో పార్లమెంటు నుండి సస్పెండ్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ ఎంపీలపై వేసిన సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా నిరంకుశ విధానాలను మానుకొని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన కొనసాగించాలని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఈ నిరంకుశ బీజేపీ ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ , జవ్వాజి విమల , గురజాల శ్రీధర్ , రామంచ అశోక్ , ఎలిగేటి రాజశేఖర్ , మల్యాల నర్సయ్య , నక్క దేవదాస్ , దాసరి రూప , బెజుగం సురేష్ , మోర తిరుపతి , పోచమల్లు , సంపత్ , బాబు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ ఫలితాల్లో 'మహతి' జిల్లా టాపర్

- అన్ని గ్రూపుల్లో అత్యధిక ఉత్తీర్ణత
- విజేతలను అభినందించిన మహతి యాజమాన్యం




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్- 22 (అక్షరం న్యూస్):** పట్టణంలోని మహతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో జిల్లాలోనే ఉన్నత ఫలితాలను సాధించి సత్తా చాటారు. శాతవాహన విశ్వవిద్యాలయం డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వెల్లడించింది. ఇందులో స్థానిక మహతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అన్ని గ్రూపుల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. అంతేకాదు ఆయా గ్రూపుల్లో గరిష్ట మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. బీఎస్సీ ఎంపీసీ గ్రూప్లో శాంతినగర్కు చెందిన ఎలిగేటి అపర్ణ 9.44 జీపీఏ సాధించి డిస్ట్రిక్ట్ టాపర్ స్థానాన్ని కైవసం చేసుకుంది. డి. రమ్య 2,08, ఎం జ్యోతి 8.89, బి. శరణ్య 8.36, ఎ. బబిత 8.31, ఎ. నిహారిక 8.22, జి. మలిత 8.16 జీపీఏ సాధనతో ముందు వరుసలో నిలిచారు. అలాగే బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్లో ఎస్. రమ్య 8.98, బి. దీపిక 8.94 జీపీఏతో తొలి స్థానాల్లో నిలిచారు. ఎస్ నేహ 8,72, జి. వాణి, 8.60, 2 వీణ 8.49, బి. అఖిల 8:46, బి శ్రీజ 8.44, ఎ. సౌజన్య 8:38, డి అఖిల 8.46, ఎ. సౌజన్య 8.38, డి అఖిల 8.36, జి శ్రావణి 8.28, కే. అఖిల, వి. మానస 8.23, కే. రజిత 8.10. వై విజయ 8,08, ఎస్ ఇందు. 8.07, డి అర్చన 8.0 జీపీఏ తో గరిష్ట మార్కులు సాధించిన వారిలో ఉన్నారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్లో రాగుల అభినయ 8.37, టి శ్రుతిలయ 8.28 జీపీఏతో అగ్ర స్థానంలో నిలిచారు. అన్ని గ్రూపుల్లో 70శాతానికి పైగా విద్యార్థులు డిస్టింక్షన్లో ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో కళాశాలలో శుక్రవారం అభినందన సమావేశం నిర్వహించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పుష్ప గుచ్చాలతో సత్కరించారు. ఉన్నత విద్యా రంగంలో మరింత రాణించి జీవితంలో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించాలని కరస్పాండెంట్ డాక్టర్ రాజు సూచించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ గెంట్యాల భూమేశ్, అధ్యాపకులు డి స్వామి, డి లక్ష్మి, శరత్ కుమార్ తదితరులున్నారు.

# న్యాయం గెలిచింది..





- కార్మిక క్షేత్రంలో ఏఐటియుసి గెలుస్తుంది.
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** సింగరేణి లో న్యాయం గెలిచిందని,కార్మిక క్షేత్రం లో ఏఐటియుసి డిసెంబర్ 27 న జరిగే ఎన్నికల్లో గెలుస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ సి.ఎస్.పి,జిడికే వన్ ఇంక్లైన్, జిడికే 11వ ఇంక్లైన్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ న్యాయ పోరాటానికి విజయం లభించిందని,ఇది సింగరేణి కార్మికులందరి విజయమని,రేపు కార్మిక క్షేత్రంలో కూడా కార్మికులు న్యాయాన్నే గెలిపిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఏఐటియుసి యూనియన్ లో చేరుతున్న వందలాదిమంది యువ కార్మికులకు స్వాగతం పలుకుతూ ఎర్ర కండువాలు కప్పి భవిష్యత్తులో యూనియన్ కు నాయకత్వ స్థానాలకు ఎదగాలని వారికి పిలుపు నిచ్చారు.అనుభవము,యువతరం కలగలిసిన మేలు కలయికగా మన సంఘం ఎదగాలని వారు కోరారు.విచ్చలవిడిగా సింగరేణి డబ్బులు ఖర్చు పెట్టి కంపెనీ దివాలా తీయించే పరిస్థితికి తీసుకొచ్చిన అధికారులు,సిఎండి పైన ఎంక్వయిరీ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరిశ్రమ లాభాలను పరిశ్రమ కోసమే ఖర్చు పెట్టాలని, సిఎస్ఆర్,డిఎంఎఫ్టి నిధులను ప్రభావిత ప్రాంతాలకే వినియోగించాలని వారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిన 29 వేల కోట్ల రూపాయలను వసూలు చేయిస్తామని మునుముందు కూడా సింగరేణి నిధులు దుర్వినియోగం కాకుండా అడ్డుకుంటామని వారు పేర్కొన్నారు.విద్యావంతులైన యువ కార్మికులచే అంతర్గత ఖాళీలు భర్తీ చేయిస్తామని,వారి పిల్లల చదువుల కోసం సింగరేణి స్కూల్స్ ని ఆధునీకరించి సిబిఎస్సి సిలబస్ పెట్టించేలా కృషి చేస్తామని,మెరుగైన వైద్య సౌకర్యం కోసం సూపర్ స్పెషాలిటీ రిఫరల్ సక్రమంగా జరిగేలా చూస్తామని వారన్నారు.గతంలో అనేక హక్కులు సాధించి అగ్రిమెంట్లు చేసిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని,భవిష్యత్తులో కూడా పోరాట పటిమ ద్వారా ఎన్నికల ప్రణాళికను అమలు చేయించే పట్టుదల ఏఐటీయుసీకి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.రాజీనామాలు చేసే నాయకులు ఒక వైపు రాజీలేని పోరాటం చేసే యూనియన్ ఒకవైపు, ఎవరిది నిజమైన కార్మిక సంఘమో ఆలోచించాలని వారు తెలిపారు.ఉద్యమకారులు,తెలంగాణ వాదులు,కార్మిక శ్రేయోభిలాషులు ఎవరికైనా ఆహ్వానం పలుకుతున్నా మని,కానీ అవినీతికర,కార్మిక విద్రోహ నాయకులు ఎంతటి వారైనా దరికి రానిచ్చే ప్రసక్తి లేదని వారు ప్రకటించారు.కార్మికుల అభిమానంతో ఆశీర్వాదంతో ఇప్పటికే గెలుపు ఖాయమైనట్లుగా కనబడుతున్నదని తప్పక 'చుక్క' గుర్తు గెలుస్తుందని త్రికరణ శుద్ధిగా 48 అంశాలు ఎన్నికల ప్రణాళిక అమలు కోసం పాటుపడ తామన్నారు.గ్యారంటీలు ఇవ్వడం కాదు యూనియనే మీకు గ్యారెంటీ అని తెలుపుతూ అమరవీరులఆశయ సాధన కోసం,అలుపెరుగకుండా పనిచేస్తామని, ఎల్లవేళలా కార్మికుల సేవకి అంకితమవుతామని హామీ ఇచ్చారు.సింగరేణిలో మెరిసేది నక్షత్రమేనని వారన్నారు.ఇంకా ఈ ద్వారా సమావేశాల్లో సంకె అశోక్,రంగు శ్రీనివాస్,ఎస్ వెంకట్ రెడ్డి,పెర్కమహేందర్ మానాల శ్రీనివాస్,పర్లపెల్లి రామస్వామి,సోహేల్, బోగ సతీష్ బాబు,ఎం.చక్రపాణీ ఎం.సంపత్,ఆరెల్లి రాజేశ్వరరావు, బి.సమ్మయ్య,గొడిశల నరేశ్,సిద్దమల్ల రాజు,కన్నం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం...!







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 22 (అక్షరం న్యూస్):** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ మరియు సాయి నగర్ లోగల కేరళ మోడల్ స్కూల్స్ లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శించిన చిత్రాలు మరియు గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించిన తీరు పలువురిని ఆకట్టుకున్నాయి ముఖ్యంగా గణిత శాస్త్ర పితామహుడు అయినటువంటి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అతన్ని స్మరిస్తూ నిర్వహించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి సతి మనోజ్ కుమార్ గణిత విభాగం అధ్యాపకులు బి శ్రీనివాస్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక క్షేత్రంలో ఏఐటియుసి గెలుస్తుంది





- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** సింగరేణి లో న్యాయం గెలిచిందని,కార్మిక క్షేత్రం లో ఏఐటియుసి డిసెంబర్ 27 న జరిగే ఎన్నికల్లో గెలుస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు.
శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ సి.ఎస్.పి , జిడికే వన్ ఇంక్లైన్, జిడికే 11 వ ఇంక్లైన్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ న్యాయ పోరాటానికి విజయం లభించిందని, ఇది సింగరేణి కార్మికులందరి విజయమని, రేపు కార్మిక క్షేత్రంలో కూడా కార్మికులు న్యాయాన్నే గెలిపిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐటియుసి యూనియన్ లో చేరుతున్న వందలాదిమంది యువ కార్మికులకు స్వాగతం పలుకుతూ ఎర్ర కండువాలు కప్పి భవిష్యత్తులో యూనియన్ కు నాయకత్వ స్థానాలకు ఎదగాలని వారికి పిలుపు నిచ్చారు. అనుభవము, యువతరం కలగలిసిన మేలు కలయికగా మన సంఘం ఎదగాలని వారు కోరారు. విచ్చలవిడిగా సింగరేణి డబ్బులు ఖర్చు పెట్టి కంపెనీ దివాలా తీయించే పరిస్థితికి తీసుకొచ్చిన అధికారులు, సిఎండి పైన ఎంక్వయిరీ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరిశ్రమ లాభాలను పరిశ్రమ కోసమే ఖర్చు పెట్టాలని, సిఎస్ఆర్ ,డిఎంఎఫ్టి నిధులను ప్రభావిత ప్రాంతాలకే వినియోగించాలని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాకీపడిన 29 వేల కోట్ల రూపాయలను వసూలు చేయిస్తామని మునుముందు కూడా సింగరేణి నిధులు దుర్వినియోగం కాకుండా అడ్డుకుంటామని వారు పేర్కొన్నారు. విద్యావంతులైన యువ కార్మికులచే అంతర్గత ఖాళీలు భర్తీ చేయిస్తామని ,వారి పిల్లల చదువుల కోసం సింగరేణి స్కూల్స్ ని ఆధునీకరించి సిబిఎస్సి సిలబస్ పెట్టించేలా కృషి చేస్తామని,మెరుగైన వైద్య సౌకర్యం కోసం సూపర్ స్పెషాలిటీ రిఫరల్ సక్రమంగా జరిగేలా చూస్తామని వారన్నారు. గతంలో అనేక హక్కులు సాధించి అగ్రిమెంట్లు చేసిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని, భవిష్యత్తులో కూడా పోరాట పటిమ ద్వారా ఎన్నికల ప్రణాళికను అమలు చేయించే పట్టుదల ఏఐటీయుసీకి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. రాజీనామాలు చేసే నాయకులు ఒక వైపు,రాజీలేని పోరాటం చేసే యూనియన్ ఒకవైపు,ఎవరిది నిజమైన కార్మిక సంఘమో ఆలోచించాలని వారు తెలిపారు. ఉద్యమకారులు,తెలంగాణ వాదులు,కార్మిక శ్రేయోభిలాషులు ఎవరికైనా ఆహ్వానం పలుకుతున్నా మని, కానీ అవినీతికర, కార్మిక విద్రోహ నాయకులు ఎంతటి వారైనా దరికి రానిచ్చే ప్రసక్తి లేదని వారు ప్రకటించారు. కార్మికుల అభిమానంతో ఆశీర్వాదంతో ఇప్పటికే గెలుపు ఖాయమైనట్లుగా కనబడుతున్నదని తప్పక 'చుక్క' గుర్తు గెలుస్తుందని త్రికరణ శుద్ధిగా 48 అంశాలు ఎన్నికల ప్రణాళిక అమలు కోసం పాటుపడ తామన్నారు.గ్యారంటీలు ఇవ్వడం కాదు యూనియనే మీకు గ్యారెంటీ



అని తెలుపుతూ అమరవీరులఆశయ సాధన కోసం,అలుపెరుగకుండా పనిచేస్తామని, ఎల్లవేళలా కార్మికుల సేవకి అంకితమవుతామని హామీ ఇచ్చారు.సింగరేణిలో మెరిసేది నక్షత్రమేనని వారన్నారు.ఇంకా ఈ ద్వారా సమావేశాల్లో సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, పెర్క మహేందర్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, సోహేల్, బోగ సతీష్ బాబు, ఎం.చక్రపాణీ ఎం.సంపత్, ఆరెల్లి రాజేశ్వరరావు, బి.సమ్మయ్య, గొడిశల నరేశ్, సిద్దమల్ల రాజు,కన్నం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -22 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ జాగృతి కోశాధికారైన బూట్ల మోహన్, సిరిసిల్ల టౌన్ జాగృతి అధ్యక్షురాలు ఆడెపు లావణ్య మరియు జాగృతికి సంబంధించిన వార్డు అధ్యక్షులు నేడు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కోడం ప్రసాద్ ,గంగాధర్ ,గిరిబాబు, ధర్మపురి, కుమార్, నీల, రాజేశ్వరి, రుచిత,రేవతి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు కామని వనిత -నలినీకాంత్ వెలుముల స్వరూప - తిరుపతిరెడ్డి మడుపు శ్రీదేవి గారు టౌన్ అధ్యక్షులు చెప్పదని ప్రకాష్, నాగ సత్యనారాయణ ,ఆకునూరి బాలరాజు ,గోలి వెంకటరమణ, గడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో ఘనంగా "మ్యాథమెటిక్స్ డే"




**రాజన్న సిరిసిల్ల /స్టాపర్/ డిసెంబర్- 22 (అక్షరం న్యూస్):** జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ లో ని వివేకానంద విధ్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీనివాస రామానజన్ జయంతి సందర్భంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మ్యాథ్స్ సంబంధించి తయారుచేసిన మోడల్స్ ఆకట్టుకున్నాయి. ఇందులో తయారు చేసిన స్క్వేర్ రూట్స్, మల్టీప్లికేషన్ టేబుల్స్, ప్లేస్ వాల్యూ, ఫ్రాక్షన్స్ , 3డి-షేప్స్ , జామెట్రికల్ ఆకృతులు, ఏటీఎం మిషన్, పెరిమీటర్ లాంటి ఆకృతులు ఉపాధ్యాయుల సహాయంతో పిల్లలు తయారుచేసిన వర్కింగ్ మోడల్స్ గణిత శాస్త్రజ్ఞుల ప్రాముఖ్యతను తెలిపే చార్ట్సఆర్ట్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గణితంలో అంకెలకు జీరో జీరోగా ఉంటుంది

- వన్ టౌన్ సిఐ ప్రమోద్ రావు
- ఘనంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** గణితంలో అంకెలకు జిరో హిరోగా ఉంటుందని, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ప్రమోద్ రావు అన్నారు. మ్యాథమెటిక్స్ జీనియస్ శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్బంగా శుక్రవారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని స్థానిక కళ్యాణ్ నగర్ లోని అపిల్ కిడ్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సిఐ ప్రారంభించారు.తెలియని విషయాలను గురించి అడిగే తెలుసుకునే తత్వాన్ని విద్యార్థులు ఆలవర్చుకొవాలని సూచించారు.శ్రీ అపిల్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ గాలి సునీత నేతృత్వంలో పలు పక్షాల బాధ్యులు దయానంద్ గాంధీ,దాసరి ఆరుణ తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో అభ్యర్థుల అన్వేషణ..







**- కాంగ్రెస్ పార్టీ గడ్డం వంశీ.. బారాసాలో వెంకటేష్ నేతకాని కొప్పుల ఈశ్వర్ బాల్క సుమన్.. బిజెపిలో ఎస్ కుమార్ వెంకటరమణ వడ్డేపల్లి రామచందర్**

**జ్యోతి నగర్ డిసెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎవరెవరు పోటీలో ఉంటారనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి నుంచి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేతకాని మరోసారి టికెట్ సాధిస్తాడా లేదా అనేది సస్పెన్స్ గా మారింది. ఇంకా ఐదు సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యుడిగా వెంకటేష్ నేత కానీ ఈ ప్రాంతంలో పెద్దగా ప్రభావం చూపలేదని అభిప్రాయం ఉంది. టిఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థులకే టిక్కెట్టు కేటాయించాలనే నియమావళితో ఉంటే తిరిగి వెంకటేష్ నేతకానికి టికెట్ లభించే అవకాశం ఉంది. కానీ టిఆర్ఎస్ పార్టీ సర్వే వల్ల అభ్యర్థులను మార్చే అవకాశం ఉంటే 2009 లో గెలిచిన బాల్క సుమన్ కు తిరిగి టికెట్ లభించే అవకాశం ఉంది అది కాదనుకుంటే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం టికెట్ కట్టబెట్టి పోటీ చేయించడానికి కూడా పార్టీ ఆలోచిస్తుంది. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కొత్త తరహాలో టికెట్ ఇవ్వాలనుకుంటే ప్రొఫెసర్ గంట చక్రపాణి బుద్ధ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లెపల్లి లక్ష్మయ్య కు కూడా టికెట్ లభించే అవకాశం ఉంది. భారత రాష్ట్ర సమితి ముందు అనేక అవకాశాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ మాత్రం ముందుగా మాజీ ఎంపీ వివేక్ కు టికెట్ ఇవ్వాలని భావించిన ఆయన అసెంబ్లీకి పోటీ చేసి గెలుపొందడంతో ఆయన కుమారుడు గడ్డం వంశికి టికెట్ లభించే అవకాశం ఉంది తొలిత చెన్నూర్ నుంచి గడ్డం వంశిని పోటీ చేయాలని భావించారు కానీ అక్కడ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా గడ్డం వివేక్ వెంకటస్వామి పోటీపడ్డారు. ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి గడ్డం వంశీ మొదటి ప్రాధాన్యతలో ఉన్నారు. అయితే 2009లో బారాసా నుంచి పోటీ చేసిన శ్రీనివాస్ గోమాస ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు ఆయన కూడా ఈ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. అయితే వంశీకి టికెట్ ఖరారు అవుతుందని భావిస్తున్న తరుణంలో ఆయన గత వారం రోజులుగా పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పర్యటిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లోని రామగుండం పెద్దపల్లి మంథని ఆసిఫాబాద్ మంచిర్యాల్ చెన్నూరు బెల్లంపల్లి ధర్మపురి నియోజకవర్గాల్లో మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. కాగా వచ్చే ఏడాదిలో మే లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గెలుపొంది దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి అనేక కోణాల నుంచి ఆలోచిస్తుంది. కాంగ్రెస్ పార్టీకి గడ్డం వంశి మినహా మరో ప్రత్యామ్నాయం లేదని వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉంటే భారతదేశ వ్యాప్తంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గాలివీస్తోంది ఈ నేపథ్యంలో బిజెపి పార్టీ టికెట్ ఎవరికీ దక్కుతుందో అనేది కూడా సస్పెన్స్ గా మారింది.

2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సీనియర్ నాయకుడు ఎస్ కుమార్ పోటీ చేసి 90000 ఓట్లు సాధించారు. టిఆర్ఎస్ పార్టీ దక్కని వివేక్ చివరి క్షణంలో బిజెపిలో చేరిన ఆయన పోటీకి సుముకత వ్యక్తం చేయలేదు. చివరి నిమిషంలో టికెట్ సాధించిన ఎస్ కుమార్ సమయం లేకపోవడం వల్ల గట్టిగా ప్రయత్నం చేసిన ఫలితం లభించలేదు . అయితే నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్ కుమార్ ధర్మపురి నుంచి పోటీ చేశారు. తిరిగి ఆయనకే టికెట్ లభిస్తుందని ఊహగానాలు ఉన్నాయి ఈసారి బిజెపి నుంచి ఖ్యాతం వెంకటరమణ వడ్డేపల్లి రామచందర్ తదితరులు టికెట్ ఆశిస్తున్నారు.

# ఆర్జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ నుండి ఏఐటీయూసీ లోకి భారీ చేరికలు









**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికులు శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన చేరికల కార్యక్రమంలో భాగంగా ఏఐటీయూసీ లో చేరారు.వారికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, బ్రాంచి ఆఫీసు బేరర్ ఆకునూరి శంకరయ్య, సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి తాని రాజబాబు, ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.చేరిన వారిలో దాసరి శ్రీనివాస్,మిట్టపల్లి మొగిలి,బుడ్డ గోపాల్, వి.నాగరాజ్,ఇ.రమేశ్, పి.రాజిరెడ్డి,పి.బాస్కర్,రంజిత్ వర్మ, రాజేంద్ర ప్రసాద్, పాషా లు ఉన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు,ఏ.రాజ్, వొన్నాల లక్ష్మి నారాయణ, ఎస్.కే.చాంద్, బండారి కనకయ్య, డి.సమ్మయ్య,బొల్లి శ్రీనివాస్,ఎన్ సునీల్, బి.రామక్రిష్ణా రెడ్డి,హెచ్ మల్చూర్, జి.వీరేశం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాబోయే ఎన్నికల్లో ఏఐటియుసి ని గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాలో నిరసన...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 22 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటులో వారం ముందు దుండగులు పొగ బాంబులు వేసి పార్లమెంట్లో భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది దాని గురించి పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకులు విచారణ జరిపించాలని పార్లమెంట్లో మాట్లాడాలని భారతీయ జనతా పార్టీని అడగడం జరిగినది దానికి వారు మా గొట్టు రట్టు అయితదని విచారణకు ఆదేశించక పార్లమెంటు సంబర్లను 152 మందిని సస్పెండ్ చేయడం మరియు బహిష్కరించడం జరిగింది దానికి నిరసనగాని శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్లలో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, కూరగాయల కొమురయ్య, అరుణ్ తేజ చారి, నాగుల విష్ణు, నాగుల రాముడు, మెండరాజు, దాడి మల్లేశం, కూర దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరు ఎమ్మెల్యే కంపల్లి సత్యనారాయణను అసెంబ్లీలో బచ్చా అన్న ఎంఐఎం అక్బరుద్దీన్ క్షమాపణ చెప్పాలి

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సతీష్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబరు 22/అక్షరం న్యూస్:** మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ను అసెంబ్లీలో లో బచ్చ అని అవమాన కరంగా మాట్లాడిన అక్బరోద్దిన్ ఒవైసీ క్షమాపణ చెప్పాలి అని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సతీష్ డిమాండ్ చేశారు.అసంబ్లీ మీటింగ్ లో మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అసంబ్లీ లో తన గళం వినిపిస్తుంటే తోటి శాసన సభ్యులు అని గౌరవం లేకుండా బచ్చ అని ఎంఐఎం శాసనసభ్యులు అక్బరోద్దీన్ ఒవైసీ మాట్లాడటం వారి అవివేకంకు నిదర్శనం అని ఒక దళిత ఎమ్మెల్యే అవడం వల్లనే వారిని అవిధంగా మాట్లాడారు అని ఇంత దురుసుగా మాట్లాడిన అక్బరుద్దీన్ ఒవైసీ కవ్వంపెల్లి సత్యనారాయణ కు క్షమాపణ చెప్పాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సతీష్ డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ చెప్పని పక్షంలో కవ్వంపెల్లి ఆత్మగౌరవం దెబ్బతినెలా మాట్లాడిన అక్బరోద్దీన్ ఒవైసీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు.



# సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా..

**- పార్లమెంటులో ఎంపీల బహిష్కరణ సిగ్గుచేటు**
**- దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు**
**- సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్, 22 (అక్షరం న్యూస్) :** శుక్రవారం పార్లమెంటులో ఎంపీల బహిష్కరణను నిరసిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక చీకటి రోజు అని, పార్లమెంటు భద్రతా వైఫల్యాల చర్చకు తావివ్వకుండా సభ్యులను బహిష్కరించి, అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం ప్రవర్తిస్తుందన్నారు. పార్లమెంటులోకి చోచ్చుకొని వచ్చిన అగాంతకులు బిజెపి పార్టీకి సంబంధించిన వారేనని విమర్శించారు. ప్రతిపక్షాలన్నీ ఇండియా కూటమిగా ఏర్పడడంతోనే బిజెపి పీఠాలు కదులుతున్నాయనిమండిపడ్డారు. సెంటిమెంటును అడ్డుపెట్టుకొని ఎన్నికలకు వచ్చి గెలవడం బిజెపికి ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. సభ్య సమాజం సిగ్గుపడేలా బిజెపి అనైతిక చర్యలకు పాల్పడుతుందని, సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా అనే నినాదంతో ఇండియా కూటమి ప్రజల ముందుకు వెళుతుందని, విద్యార్థులు మేధావులు కార్మికులు కర్షకులు ఆలోచించవలసిన అవసరం ఆసన్నమైందన్నారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా బిజెపి చేస్తున్న చర్యను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, బిజెపి చేసిన చర్యను అందుకే బిఆర్ఎస్ ఖండించలేదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను, పౌర హక్కులను, భారత రాజ్యాంగాన్ని కాలరాస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే..



- కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే అయినా కూడా భాష మారడం లేదు..

**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 22 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మానకొండూరు నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసయ్య బాలకిషన్ మాట్లాడుతూ కవ్వంపల్లి పై,నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పవిత్రమైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రోతల్ కార్యక్రమాలు నడిచాయని చెప్పిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , గతంలో బ్రోతల్ హౌజ్ లో, రెడ్ హ్యాండ్ గా దొరికిన చరిత్ర మరిచి పోయావా, నిన్ను ఆ కేసులో విడిపించింది ఎవరో కూడా చెబుతా అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై విరుచుకు పడ్డ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నేను ఉచిత వైద్యం మాత్రమే చేశానని అని చెప్పిన కవ్వంపల్లికి పచ్చునూరు గ్రామంలో 50 ఎకరాలు,

అలుగునూరులో 14 ఎకరాలు, హైదరాబాదులో రెండు బిల్డింగులు ఏ విధంగా సంపాదించావు ని హాస్పిటల్ లో బ్రోతల్ కార్యక్రమాలు చేసే సంపాదించావా కవ్వంపల్లి అని ప్రశ్నించాడు. ఒక డాక్టర్ గా, ఎమ్మెల్యే గా నువ్వు భాష మార్చుకోకపోతే, నీ భాషలోనే నీకు సమాధానం చెబుతాను నువ్వు ఒక్కటంటే నేను 100 అంటాం అని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎంపిగా బండి సంజయ్ గెలిచి 5 ఎండ్లు గడిచిన కరీంనగర్ కు చేసింది ఏమీ లేదని అన్నారు.

రాజకీయాలలో శత్రువులు ఉండరు ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను సాధించిన వ్యక్తి ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు..తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పళ్ళెంలో పెట్టి ఇప్పుడు అధికార పార్టీ కి ఇచ్చుమని అన్నారు. దొంగలు ఊళ్ళో ఉండాలని రోగులు ఊరి బయట ఉండాలని నిన్న అసెంబ్లీలో ఓ మహిళ మంత్రి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాజకీయాలలో ఏ రోజు జరిగిన విషయం పట్ల ఆ రోజే చర్చ పెట్టలన్నారు. తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి ప్రధాన కారణం కాంగ్రెస్ నాయకుల దుష్ప్రచారమని అన్నారు. మూడు నెలల్లో రానున్న పార్లమెంటు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త గెలుపు లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని ముఖ్య కార్యకర్తల సమావేశంలో మానకొండూరు నియోజకవర్గ కార్యకర్తలకు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు..అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సొంత కార్యకర్తలకు మధ్య సఖ్యత లేక విభేదాలు ఏర్పడి పార్టీలో గ్రూపులుగా ఏర్పడి వర్గపోరు కొనసాగుతుందని, ఇలానే కొనసాగితే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలవడం సాధ్యమేనా? అంటూ సొంత పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు మామూలు కార్యకర్తలను కూడా గుర్తించకపోవడమే కాకుండా సరైన గుర్తింపు కూడా ఉండటం లేదంటూ ఎవరికి చెప్పుకోవాలో తెలియక సొంత



పార్టీ నాయకులు మదన పడుతున్నారని అన్నారు. పార్టీలో ఒకరికొకరు ఆరోపణలు చేసుకున్నరు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను వెంటాడుతున్న వీధి కుక్కలు

-భయబ్రాంతులకు గురి అవుతున్న చిన్నారులు

-మున్సిపల్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి: డిమాండ్ చేసిన ప్రజలు



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 22 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ప్రజలపై వీధి కుక్కలు వెంటాడుతు కరుస్తున్నాయని ప్రజలు ఆరోపించారు. చిన్నారులు స్కూలుకు, బయటకు వెళ్లాలన్న వీధి కుక్కలు వెంటపడుతూ కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని సిరిసిల్ల పట్టణంలో వాడవాడకు గల్లి గల్లి కి కుక్కల బెడద అధికంగా ఉన్నదని ఆరోపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల బెడద లేకుండా కట్టుదిట్టమైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## మండేలగూడెం హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుక



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 22:** ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజం పుట్టిన రోజు ను పురస్కరించుకొని మండలంలోని మండేలగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ సందర్బంగా పాఠశాల లో రామానుజం జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు , డ్రాయింగ్ పోటీలు మరియు గణిత ప్రదర్శన నిర్వహించా రు . అనంతరం ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామానుజం గారి ప్రశస్త్యం గురించి , గణిత పరిశోదనల గురించి వివరించనైనది . విజేతలకు బహుమతులు ఇవ్వనైనది .ఇందులో గణిత ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీను , రాజశేఖర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్.ఎం.పి, పిఎంపి అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- మూడోసారి అధ్యక్షులుగా కుడికాల రవికుమార్



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ ఆగస్టు- 22 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల ఆర్.ఎం.పి,పి.ఎం.పి కమ్యూనిటీ పారమెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా సిరిసిల్ల టౌన్ అధ్యక్షులుగా కుడికాల రవికుమార్, ప్రధాన కార్యదర్శి అలువాల ఈశ్వర్ కోశాధికారి జడల అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, జోనల్ జోనల్ గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి రాజమౌళి, కార్యదర్శి చెన్నమాదవుని నర్సింహారాజు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస మూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దాసి రాజమల్లు, కార్యదర్శి మందాడి రాజలింగం, దేవులపల్లి రాజమల్లు, అదికార ప్రతినిధి బోగ వెంకటేశ్వర్లు, మాసం భాస్కర్, ఆర్.ఎం.పి, పిఎంపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనాపై అవగాహన సదస్సు..

-ఎంపీపీ కందకట్ల కళావతినరహరి



**వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** సంగెం మండలంలో రైతువేదికలో కరోనా కొత్త వేరియంట్ జెఎన్ -1 పైన అవగాహనా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి మాట్లాడుతూ కరోనా పట్ల ప్రజలు జాగ్రత్త గా ఉండాలని అన్నారు .గ్రామాలలో గ్రామపంచాయతీ సెక్రెటరీ లు శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా చేయించాలి .ఎ ఎన్ ఎం లు మరియు ఆశ వర్కర్లలు గ్రామాలలో కరోనా పైన ప్రజలకు అవగాహనా కల్పించాలని అన్నారు .గ్రామాలలో డప్పు సాటింపులు చేసి ప్రజలను మోటివేషన్ చేయాలి కరోనా పైన అవగాహన తేవాలని వారికి సూచించారు. ఈ కరోనా విపత్తు లో మిమ్మల్ని, మీతో పాటు అందర్నీ రక్షించుకుందుకు చేయాల్సినవి, తరుచు చేతులు శుభ్రపరుచుకోవాలి. సబ్బు మంచి నీళ్ల తో చేతులు శుభ్రపరుచుకోవాలి. శానిటైజర్ వాడాలి! తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు కర్చీఫ్ లేదా టిష్యూ ముఖానికి అడ్డు పెట్టుకోవాలి. వాడిన టిష్యూలని ఇంకా మాస్క్ లని మూసేసిన చెత్తకుండీలలో మాత్రమే ఎప్పటికప్పుడు వేయాలి.

జ్వరం, ఊపిరి తీసుకోవడం లో ఇబ్బందులు,దగ్గు లేదా జలుబు ఉన్నట్లయితే వెంటనే వైద్యులని సంప్రదించండి! వైద్యుని దగ్గరికి వెళ్లే ముందు.మీకు పైన చెప్పిన లక్షణాలు కనుక ఉంటే.

జన సమూహాలకి దూరంగా ఉండండి, దగ్గు లేదా జ్వరంగా ఉంటే ఇతర వ్యక్తులకి దూరంగా ఉండండి. జనం లో ఎక్కువగా తిరగడం సాధ్యమైనంత తక్కువ చేయండి. దగ్గు లేదా జ్వరం ఉన్న వాళ్లకి కనీసం 1 మీటర్ దూరం పాటించండి. మీ కళ్ళని, ముక్కుని, నోరుని లేదా ముఖాన్ని ముట్టుకోకూడదు. జనం లో ఉన్నప్పుడు ఉమ్మడం కానీ, దగ్గడం లేదా తుమ్మడం చేయకూడదు. తుమ్మడం, దగ్గడం చేసినపుడు కర్చీఫ్ తో కానీ లేదా టిష్యూ తో కానీ అడ్డంగా పెట్టుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,.ఎంపీడీవో. రవీందర్ సర్పంచ్ గుండేటి బాబు ఎంపీటీసీ మల్లయ్య,ఉదయ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది. ఎంపిటిసిలు సర్పంచులు చైర్మన్లు సెక్రెట్రీస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు చీదరింపులు-పెద్దోల్లకు రాచ మర్యాదలా?

- ఖని ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యతమైన వైద్యం అందించక ఆసుపత్రికి వచ్చే రోగులు మృత్యువాత పడుతున్నందుకా మీ సంబరాలు.
- ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందా?
- పేషంట్లు వారి బంధువులపై గూండాయిజం ప్రదర్శిస్తున్న వీధి గూండాలా?
- ఆస్పత్రి ప్రిన్సిపల్,సూపరింటెండెంట్ చోద్యం చూస్తున్నారా లేక రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారా?
- ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా అభద్రత భావానికి లోనవుతున్న మహిళలు పేషెంట్లు.
- ఇబ్బందులకు గురి చేసే సిబ్బందిపై కోకొల్లాలుగ ఫిర్యాదులు,మచ్చుకైనా పట్టించుకోని యంత్రాంగం.
- వారి భారి నుండి"రక్షించండి మహాప్రభో"అంటూ మొరపెట్టుకుంటున్న సామాన్య,నిస్సహాయక ప్రజానీకం.
- క్రమశిక్షణ లేని సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు శూన్యం.
- నిప్పులు చరిగిన మద్దెల దినేష్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 22/అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రి ప్రతి పేదవాడి ఆశా జ్యోతి, "అమ్మో ప్రభుత్వ ఆసుపత్రా"అనే భయాన్ని,వైద్యులపై ప్రజల అపనమ్మకాన్ని పటాపంచలు చేస్తూ వైద్య చికిత్సలకు అణా పైసా లేకున్నా కూడా గవర్నమెంట్ ఆసుపత్రి అక్కున చేర్చుకుని మమ్మల్ని కాపాడుకుంటుందన్న ఆత్మస్థైర్యం. ఆ నమ్మకంతోనే ఆసుపత్రిని తమ దేవాలయంగా వైద్యుల్ని తమ దైవాలుగా కొలుస్తున్న సామాన్య ప్రజలకు అండగా నిలుస్తోంది గోదావరిఖని సార్వజనిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి.

రామగుండం మెడికల్ కళాశాల నిర్వహణలో భాగమై కోల్బెల్ట్,ఎన్ టి పి సి నిధుల కేటాయింపుతో సింగరేణి ప్రాంతంలో అత్యాధునిక ప్రామాణికాలతో దినదినం అభివృద్ధి చెందుతూ పారిశ్రామిక ప్రాంతవాసులకే కాకుండా చుట్టూ గ్రామాలు,సుదూర ప్రాంతాల నుంచి చికిత్స కోసం వస్తున్న రోగులకు ఎల్ల వేళలా వైద్య సదపాయాలు కల్పిస్తూ,గర్భిణీ స్త్రీలను- వారి పిల్లలను కనుపాపల్లా చూసుకుంటూ అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం వస్తున్న వారి ప్రాణాలు కాపాడుతున్న ఆస్పత్రి మన ప్రాంతానికే గర్వకారణం అయినప్పటికీ%ా

% సామ్రాజ్యాధిపతులం మేమే అంటూ నియంతృత్వ పోకడలతో ఆస్పత్రిలో నియమితులైన పెత్తందారులు, పైరవీ కారుల సహాయంతో నిఘా భద్రతా,ఇతరత్రా విభాగాల్లో ఏమాత్రం అనుభవం లేకుండా కాంట్రాక్టులు చేజిక్కించుకున్న కొందరు మిడి మిడి జ్ఞానులు, కాంట్రాక్టర్ల కి జేజేలు కొట్టేవాళ్లకి ఎలాంటి ప్రామాణికాలు లేకుండా ఆసుపత్రిలో కొలువులు అమ్ముకుంటూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కొందరివల్ల వైద్యం కోసం వస్తున్న రోగులకు కనీస సౌకర్యాలు లేక సరైన మందులు ఇవ్వక ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేనందుకు సంబరాలు జరుపుకోవడం వంటి చర్యలు క్రమశిక్షణలో ఉంచాల్సిన ఆస్పత్రి పెద్దలు సాక్షాత్తు క్రమశిక్షణ విస్మరించి ఆస్పత్రిలో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మద్దెల దినేష్ విమర్శించారు. ఈ చర్యల వల్ల పాలన,భద్రత ఇంకా భవిష్యత్ ఆగమ్యగోచరంగా,సమాధానం లేని ప్రశ్నగా మిగలబోతుంది.

ముఖ్యంగా నూతనంగా ఆస్పత్రిలో నియమించిన సెక్యూరిటీ సిబ్బంది వ్యవస్థ తమ విధి నిర్వహణలో,రోగులు వారి కూడా వచ్చే సేవకులకు సహాయం,వారితో సత్సంబంధాల విషయంలో పూర్తిగా విఫలం అయిందని చెప్పాలి. కారణం సెక్యూరిటీ సిబ్బంది నియామక ప్రక్రియలో సంభందిత కాంట్రాక్టరు సిబ్బందికి తగిన అర్హతలు ఉన్నాయో లేవో తెలుసు కోకుండా కమీషన్లకు కక్కుర్తి పడి వారిని స్వార్థ ప్రయోజనాల కోసం నియమించుకోవడం. భద్రత సిబ్బంది నిర్లక్ష్య వైఖరి క్రమశిక్షణా రాహిత్యం కారణం గా పేదవారికి చీదరింపులు, పెద్దవారికి రాచ మర్యాదలు,సిఫార్సు చేసిన వారికి సకల సదుపాయాలు,వారు పేషెంట్లతో దురుసుగా ప్రవర్తించిన,ఇదేంటని ప్రశ్నించే వారిపై దౌర్జన్యం చేసి, పిడిగుద్దులతో దాడి చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తప్పతాగి విధుల్లోకి వచ్చి అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పాలన నియంతకి చేరువయ్యేందుకు సెక్యూరిటీ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వారికి ప్రతిరోజు నూతనోత్సహాన్ని అందించి రాక్షసానందం పొందుతున్నారు కొందరు ప్రబుద్ధులు. గడిచిన పది రోజుల క్రితం ప్రసవం కోసం వచ్చిన పేషెంటుని పరామర్శించడానికి వచ్చిన బంధువులపై సెక్యూరిటి సిబ్బంది దాడి చేయడం, ఇష్టానుసారంగా వారితో ప్రవర్తించడంలాంటి ఈ విధానాల వల్ల ఆస్పత్రి పరువు పోయి అభాసుపాల వుతుందని కొన్ని సందర్భాల్లో క్షేత్ర స్థాయిలో సమగ్ర నివేదికలు ఆస్పత్రి పాలన యాంత్రంగానికి అందినప్పటికి ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ స్పందించినట్టు నటించి నామమాత్రపు చర్యలు తీసుకుని తూతూ మంత్రంగా వ్యవహరించారు. ఈ శైలిని అనుసరించి ఇదంతా సహజమే అనే భావనలో ఏం చేసినా మమ్మల్ని ప్రశ్నించేవారు లేకపోగా వెనకేసుకొచ్చేవారు అణువణువునా ఉన్నారనే ధీమాతో సెక్యూరిటీ దుస్తులు వేసుకొని పేట్రేగపోతూ గుండాయిజాన్ని ప్రదర్శిస్తున్న సిబ్బందిని చూసి వారి భారి నుండి "రక్షించండి మహాప్రభో" అంటూ మొరపెట్టుకుంటున్న సామాన్య, నిస్సహాయక ప్రజానీకానికి అండగా నిలిచి, వైద్యం కోసం వచ్చి చికిత్స తీసుకుంటున్న మహిళల్లో నెలకొన్న భద్రతా సిబ్బందేనా లేక హాస్పిటల్ రౌడీలా అనే భయాన్ని తొలగించి సామరస్యంగా వ్యవహరిస్తూ గతంలో మాదిరిగా"అమ్మో ప్రభుత్వ ఆస్పత్రా"అనే పాత భయాన్ని ప్రజల్లోకి రాకుండా సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చి వాళ్లపై ఉన్న అభద్రతా భావాన్ని పారద్రోలి ఆస్పత్రి గౌరవాన్ని కాపాడాలని ఆయన కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609